



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 62 | శనివారం 18 - 10 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 62 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 18 SATURDAY OCTOBER 2025 PAGES : 8 Rs :2-00


## వడ్డెర్లకు చేయూతనిచ్చేలా

# కీలక నిర్ణయం తీసుకున్న సీఎం చంద్రబాబు



- మైనింగ్ లీజుల్లో వడ్డెర కులస్తులకు 15 శాతం రిజర్వేషన్లు
- సీనరేజి, ప్రీమియంలో 50 శాతం రాయితీ ఇవ్వాలని నిర్ణయం
- రాష్ట్ర ఖనిజ సంపదపై పూర్తిస్థాయి అధ్యయనానికి సీఎం ఆదేశం
- గనుల తవ్వకాలపై శాటిలైట్, డ్రోన్లతో పటిష్ఠ నిఘా
- ఉచిత ఇసుక విధానం సామాన్యుడికి చేరేలా చూడాలని స్పష్టం
- పెండింగ్‌లో ఉన్న 6,500 మైనింగ్ దరఖాస్తులకు గ్రీన్ సిగ్నల్

అమరావతి: రాష్ట్రంలో వడ్డెర సామాజిక వర్గానికి ఆర్థికంగా చేయూతనిచ్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. మైనింగ్ లీజుల కేటాయింపులో వారికి 15 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అవసరమైన విధానాన్ని తక్షణమే రూపొందించాలని గనుల శాఖ అధికారులను ఆదేశించారు. సీనరేజి, ప్రీమియం వంటి చెల్లింపుల్లో వారికి 50 శాతం రాయితీ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ అంశంపై పూర్తి ప్రతిపాదనలు సిద్ధం చేసి, తదుపరి కేబినెట్ సమావేశంలో చర్చకు తీసుకురావాలని సూచించారు. శుక్రవారం సచివాలయంలో గనులు, భూగర్భ వనరుల శాఖ, ఉచిత ఇసుక విధానంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వడ్డెర్లకు లీజులు కేటాయించడమే కాకుండా, వారిని ఎంఎస్ఎంఈలుగా ప్రోత్సహించేలా ప్రస్తుత పాలసీలతో అనుసంధానం చేయాలని దిశానిర్దేశం చేశారు. వెనుకబడిన వర్గాలైన వడ్డెర్లకు ఆర్థిక ప్రయోజనాలు కలిగేలా లీజు కేటాయింపు విధానాన్ని రూపొందించాలని సీఎం స్పష్టం చేశారు. మైనింగ్ లీజుల కేటాయింపుతో పాటు వారు ఎంఎస్ఎంఈలుగా ఎదిగేందుకు కూడా ప్రస్తుతం ఉన్న పాలసీని అనుసంధానించాలని అన్నారు.

**ఉచిత ఇసుకతో ప్రజలకే ప్రయోజనం దక్కాలి**

ఇక, ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానం ద్వారా ప్రజలందరికీ ప్రయోజనం కలగాలని సీఎం స్పష్టం చేశారు. దీనికి అనుగుణంగా ఉచిత ఇసుక సరఫరాను సమర్థవంతంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వ్యవస్థలో ఉన్న లోపాలను వినియోగించుకుని దుర్వినియోగం చేసే అవకాశం లేకుండా నిబంధనలు కఠినంగా అమలు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈ సీజన్ కోసం 66.5 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను నిల్వ చేశామని... ప్రస్తుతం అన్ని స్టాక్ పాయింట్లలోనూ 43 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీనిపై సీఎం స్పందిస్తూ చిట్టచివరి వ్యక్తికీ ప్రయోజనం దక్కేలా ఇసుక లభ్యత జరగాలని అన్నారు. ఇసుక లోడింగ్ తో పాటు రవాణాకు అతితక్కువ వ్యయం అయ్యేలా చూడాలని సీఎం సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ఇసుక లభ్యతపై ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల్లోని అన్ని రూట్లలో పెట్టిన సీసీ కెమెరాల నిఘాను మరింత పటిష్టం చేయాలని సీఎం సూచించారు. ఆర్టీజీఎస్ ద్వారా ఉచిత పంపిణీ విధానంపై పర్యవేక్షించాలని సీఎం అన్నారు.

**విలువ జోడింపుతోనే అదనపు ఆదాయం**

రాష్ట్రంలో లభ్యం అవుతున్న ఖనిజాల విలువపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గనుల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఖనిజాలకు విలువ జోడింపుతోనే అదనపు ఆదాయం వస్తుందని సీఎం సూచించారు. మేజర్, మైనర్ మినరల్స్ ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.3320 కోట్ల ఆదాయార్జనను లక్ష్యంగా పెట్టుకున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గతంతో పోలిస్తే 34 శాతం మేర అదనంగా గనుల శాఖ నుంచి ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. మాంగనీస్ లాంటి మేజర్ ఖనిజాల ఉత్పత్తిలో 72 శాతానికి పైగా ఆదాయం వస్తోందని వివరించారు.

దీనిపై స్పందించిన సీఎం ఏపీలో ఉన్న మినరల్ వెల్త్ విలువను అంచనా వేయాలని సూచించారు. ఒడిశా లాంటి రాష్ట్రాల్లో వాల్యూ ఎడిషన్ ద్వారా ఎక్కువగా ఆదాయాన్ని పొందుతున్నారని.. రూ.50 వేల కోట్ల ఆదాయం ఖనిజాల నుంచే వస్తోందని సీఎం తెలిపారు. ఏపీలోనూ అందుకు తగిన విజన్ ప్లాన్ తయారు చేసి విలువ జోడిస్తే రూ.20-30 వేల కోట్ల ఆదాయాన్ని ఆర్జించే అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. పెండింగ్ లో ఉన్న 6500 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో గనుల తవ్వకాలకు సంబంధించి శాటిలైట్ చిత్రాలు, డ్రోన్ ఆధారిత టెక్నాలజీతో విశ్లేషించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఇచ్చిన పర్మిట్లు, జరిగిన తవ్వకాలు ఎంత అనేది ఎప్పటికప్పుడు విశ్లేషించాలన్నారు. అనలటిక్స్ ను వినియోగించుకుని జరిగిన తవ్వకాలను అంచనా వేయాలన్నారు. బీచ్ శాండ్ మినరల్స్ లాంటి భార ఖనిజాల మైనింగ్ తో పాటు విలువ జోడింపు ద్వారా అధిక ఆదాయం సాధించేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. అలాగే కడపలో నిర్మించనున్న స్టీల్ ప్లాంట్ కు ముడి ఇనుము ఖనిజం సరఫరా పై కూడా అధ్యయనం చేయాలని సూచించారు. ఈ సమీక్షకు గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఆ శాఖ ఉన్నతాధికారులు ముఖేష్ కుమార్ మీనా, ప్రవీణ్ కుమార్, ఆర్టీజీఎస్ అధికారులు హాజరయ్యారు.

# తండ్రి చెప్పిన మాటలను గుర్తు చేసుకున్న మంత్రి నాదెండ్ల



అమరావతి: పౌరసరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రోజు తన తండ్రి చెప్పిన మాటలను మంత్రి నాదెండ్ల మనోహర్ మరోసారి గుర్తుచేసుకున్నారు. "పది మందికి ఉపాధి కల్పిస్తూ, గౌరవం కోసం పనిచేసే రైస్ మిల్లర్లకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలి" అని తన తండ్రి సూచించారని ఆయన తెలిపారు. విజయవాడలోని తాజ్ వివంత హోటల్‌లో శుక్రవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన తండ్రి సూచనలు పాటిస్తున్నానని, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అందర్నీ కలుపుకొని పనిచేస్తున్న మిల్లర్లకు అండగా ఉంటానని తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి నాదెండ్ల ప్రకటించారు. ఇందుకు సంబంధించి ఈ నెల 27 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 24 నుంచి 48 గంటల్లోనే వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పలు సంస్కరణలు తీసుకొచ్చినట్లు నాదెండ్ల తెలిపారు. ఇకపై వాట్సాప్ ద్వారా కేవలం 'హాయ్' అని సందేశం పంపితే చాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలయ్యేలా ఏర్పాట్లు చేశామన్నారు. ప్రభుత్వ కార్యకలాపాలను కాగితరహితంగా మార్చే దిశగా అడుగులు వేస్తున్నట్లు వివరించారు. గత ప్రభుత్వం మిల్లర్లకు చెల్లించాల్సిన రూ. 1,674 కోట్ల బకాయిలను తమ ప్రభుత్వం తీర్చిందని, అలాగే మిల్లర్లకు ఇవ్వాల్సిన రూ. 763 కోట్లను కూడా చెల్లించి పారదర్శకతను నిరూపించుకున్నామని నాదెండ్ల పేర్కొన్నారు. బ్యాంక్ గ్యారెంటీల నిష్పత్తిని 1:2గా నిర్ణయించామని, దీని కోసం 35 బ్యాంకుల సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. తేమ శాతం కొలిచే యంత్రాలు, నాణ్యమైన గోనె సంచులు, రవాణా సౌకర్యాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని మిల్లర్లకు మంత్రి సూచించారు. పీడీఎస్ బియ్యం స్మగ్లింగ్‌ను అరికట్టడంలో ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. వ్యవస్థను గౌరవిస్తూ, రైతు సంక్షేమం కోసం అందరం కలిసికట్టుగా మార్పు కోసం పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ సీజన్‌లో ధాన్యం సేకరణ కోసం 3013 రైతు సేవా కేంద్రాలు, 2061 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, మొత్తం 10,700 మంది సిబ్బంది విధుల్లో ఉంటారని వివరించారు. ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్స్ ప్రతినిధులకు ముందుగానే మంత్రి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు..పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ధాన్యం సేకరణ వివరించారు. సివిల్ సప్లై కార్పొరేషన్ వీసీ %c% ఎండీ ఢిల్లీ రావు మాట్లాడుతూ ఈరోజు జాయిన్ అయిన నేను రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధుల సమావేశంలో పాల్గొనటం చాలా ఆనందంగా ఉందన్నారు. 2024-2025 సంవత్సరం ధాన్యం కొనుగోలు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొచ్చిందన్నారు. సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ ఆర్. గోవిందరావు, ఎఫ్ సీఐ జీఎం విజయ్ కుమార్ యాదవ్ ప్రసంగించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వల్లూరి సూరి ప్రకాశ్ రావు కోశాధికారి రంగయ్య నాయుడు మరియు 26 జిల్లాల రైస్ మిల్లర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పరకామణి చోరీ కేసు: టీటీడీ ఈవోపై హైకోర్టు సీరియస్

- తిరుమల పరకామణి చోరీ కేసుపై హైకోర్టులో విచారణ
- కౌంటర్ దాఖలు చేయకపోవడంతో ఈసీపై ఆగ్రహం
- ఈ నెల 27న వ్యక్తిగతంగా హాజరుకావాలంటూ ఈవోకు ఆదేశం




అమరావతి: తిరుమల పరకామణిలో జరిగిన భారీ చోరీ కేసుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీవ్రంగా స్పందించింది. ఈ వ్యవహారంలో ఇప్పటివరకు కౌంటర్ దాఖలు చేయకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన న్యాయస్థానం, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కార్యనిర్వహణాధికారి (ఈవో) వ్యక్తిగతంగా హాజరు కావాలని కఠిన ఆదేశాలు జారీ చేసింది. శుక్రవారం ఈ కేసు విచారణ సందర్భంగా, టీటీడీ అధికారుల తీరుపై న్యాయమూర్తి అసహనం ప్రదర్శించారు. కౌంటర్ దాఖలు చేయడంలో జాప్యంపై ప్రశ్నించారు. ఈ నెల 27న జరిగే తదుపరి విచారణకు ఈవో కచ్చితంగా హాజరుకావాలని, లేనిపక్షంలో రూ. 20 వేల జరిమానా విధించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కౌంటర్ దాఖలు చేసేందుకు గడువు కావాలని టీటీడీ తరఫు న్యాయవాది కోరడంతో, కోర్టు ఈ విచారణను ఈ నెల 27వ తేదీకి వాయిదా వేసింది. కోర్టు ఆదేశాల మేరకు ఈ కేసును దర్యాప్తు చేస్తున్న సీఐడీ అధికారులు, ఇప్పటికే తిరుమల పరకామణిలోని కీలక దస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తునకు సంబంధించిన ప్రాథమిక నివేదికను, సీజ్ చేసిన ఫైళ్లను శుక్రవారం కోర్టుకు సమర్పించారు. గతంలో రవికుమార్ అనే ఉద్యోగి పరకామణిలో భారీగా అవకతవకలకు పాల్పడినట్లు 2023లో ఆరోపణలు వచ్చాయి. అయితే, అప్పటి వైసీపీ ప్రభుత్వ హయాంలో టీటీడీ అధికారులు ఈ అంశంపై పూర్తిస్థాయి విచారణ జరపకుండా లోకాయుక్త ద్వారా రాజీ కుదిర్చారని ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో, శ్రీనివాసులు అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో న్యాయస్థానం ఈ కేసును సీరియస్‌గా తీసుకుని విచారణ జరుపుతోంది.

# శ్రీవారి లడ్డూ ధరలు పెంచుతున్నారా?... క్లారిటీ ఇచ్చిన బీఆర్ నాయుడు



అమరావతి: శ్రీవారి లడ్డూ ప్రసాదం ధరను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పెంచనుందంటూ కొన్ని రోజులుగా ప్రచారంలో ఉన్న వార్తలపై టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు స్పష్టత ఇచ్చారు. లడ్డూ ధరను పెంచే ఆలోచన తమకు ఏమాత్రం లేదని ఆయన తేల్చిచెప్పారు. ఈ మేరకు వస్తున్న వార్తలు పూర్తిగా నిరాధారమైనవని, అవాస్తవమని కొట్టిపారేశారు. కొన్ని బాధ్యతారహిత మీడియా సంస్థలు ఉద్దేశపూర్వకంగానే ఇలాంటి తప్పుడు వార్తలను ప్రసారం చేస్తున్నాయని బీఆర్ నాయుడు ఆరోపించారు. టీటీడీ ప్రతిష్ఠకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావాలనే దురుద్దేశంతోనే ఈ దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇలాంటి నిరాధారమైన కథనాలను తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. భక్తులు ఎవరూ ఈ వదంతులను నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. పవిత్రమైన తిరుపతి లడ్డూ ప్రసాదం ధరను పెంచే ప్రతిపాదన టీటీడీ వద్ద ఎప్పుడూ లేదని, భవిష్యత్తులో కూడా అలాంటి ఆలోచన చేయబోమని బీఆర్ నాయుడు పునరుద్ఘాటించారు. టీటీడీపై బురద చల్లే ప్రయత్నంలో భాగంగానే కొందరు ఇలాంటి అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

# మద్యం బాటిళ్లపై క్యూఆర్ కోడ్ మేమే తెచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారు: పేర్ని నాని



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో మద్యం అమ్మకాలపై ప్రభుత్వం ప్రవేశపెడుతున్న క్యూఆర్ కోడ్ విధానం ఒక పెద్ద డ్రామా అని, రాష్ట్రవ్యాప్తంగా వెలుగుచూసిన కల్తీ మద్యం దందాను కప్పిపుచ్చుకునేందుకే ఈ నాటకాలకు తెరలేపారని మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని విమర్శించారు. మద్యం బాటిళ్లపై క్యూఆర్ కోడ్ విధానాన్ని తామే కనిపెట్టినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, జగన్ ప్రభుత్వ హయాంలోనే ఫ్యాక్టరీ నుంచి వచ్చే ప్రతి మద్యం బాటిల్‌కు క్యూఆర్ కోడ్ ఉండేదని గుర్తుచేశారు. "మీరు అధికారంలోకి రాగానే ఆ విధానాన్ని ఎందుకు తొలగించారు? ఇప్పుడు మీ మద్యం దందాలు కుళ్లి కంపు కొడుతుంటే, కల్తీ వ్యాపారం చేయిదాటిపోతుంటే మళ్లీ అదేదో ఘనకార్యంలా ఎందుకు తెరపైకి తెస్తున్నారు?" అని ప్రభుత్వాన్ని నిలదీశారు. గత 17 నెలలుగా రాష్ట్రంలో టీడీపీ నేతలే లిక్కర్ షాపుల నుంచి బెల్ట్ షాపుల వరకు నకిలీ మద్యాన్ని జోరుగా సరఫరా చేశారని పేర్ని నాని సంచలన ఆరోపణలు చేశారు. వాటాల పంపకంలో తేడాలు రావడంతోనే ఈ వ్యవహారం మొత్తం బట్టబయలైందని అన్నారు. కలెక్టర్ల సమావేశంలో స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబే రాష్ట్రంలో బెల్ట్ షాపులు ఉన్నాయని అంగీకరించారని తెలిపారు. నకిలీ మద్యం కేసులో అరెస్టులు, నిందితుల స్టేట్‌మెంట్లు మొత్తం ఒక మ్యాచ్ ఫిక్సింగ్ అని ఆయన ఆరోపించారు. "ప్రధాన నిందితుడిగా చెబుతున్న జనార్దన్‌ను పెళ్లికి వస్తుంటే రిసీవ్ చేసుకున్నట్లుగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత అతనితో 'వైసీపీ హయాం నుంచే చేస్తున్నా' అని ఓ వీడియో స్టేట్‌మెంట్ ఇప్పించి, కథను మాజీ మంత్రి జోగి రమేశ్ వైపు తిప్పేందుకు సిగ్గులేకుండా ప్రయత్నిస్తున్నారు" అని మండిపడ్డారు. ఈ కేసులో జయచంద్రారెడ్డి, సురేంద్రనాయుడు వంటి వారిని ఎందుకు పట్టుకోలేదని ప్రశ్నించారు. సోషల్ మీడియా పోస్టులు పెడితే రెడ్ కార్నర్ నోటీసులు ఇచ్చే ప్రభుత్వం, ఈ కేసులోని నిందితులకు ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. ఆర్భాటంగా ప్రకటించిన 99 రూపాయలకే మద్యం హామీని ఎందుకు అటకెక్కించారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

# జలజీవన్ మిషన్ కింద ఇంటింటికి కొళాయి కనెక్షన్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 17 : జలజీవన్ మిషన్ కింద ఇంటింటికి కొళాయి కనెక్షన్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య జిల్లా స్థాయి కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. జల వనరుల ఆధారంగా ఇంటింటికి సురక్షితమైన తాగునీరు సరఫరా చేయాలని కలెక్టర్ అన్నారు. 265 రెవెన్యూ గ్రామాలు ఉండగా 3.64 లక్షల కుటుంబాలు గ్రామీణ ప్రాంతంలో నివాసం ఉంటున్నాయన్నారు. ప్రస్తుతం 1.48 లక్షల గృహాలకు మాత్రమే కొళాయి కనెక్షన్లు ఉన్నాయని, మిగిలిన 2,15,808 గృహాలకు కొళాయి కనెక్షన్లు ఇవ్వాల్సి ఉందన్నారు. డిసెంబర్ 31వ తేదీ నాటికి 4,493 కనెక్షన్లు ఇవ్వాలన్నారు. 369 చిన్న చెరువులు ఉండగా, మధ్యస్థమైన చెరువులు 25 ఉన్నాయన్నారు. 5,083 చేతిపంపులు పనిచేస్తున్నా యన్నారు. తాగునీటి ప్రాజెక్టులు సమర్థంగా నిర్వహణ, పర్యవేక్షణకు జిల్లా, గ్రామీణ స్థాయిలో కమిటీలు పనిచేస్తున్నాయన్నారు. 2028 సంవత్సరం నాటికి తలసరి 55 లీటర్ల నీటిని సరఫరా చేయాలనే లక్ష్యంతో జలజీవన్ మిషన్ కింద పనులు జరుగుతున్నా యన్నారు. జలజీవన్ మిషన్ కింద 64 పనులు ఇప్పటివరకు ప్రారంభించక పోతే సదరు ఏజెన్సీలకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. రెండు వారాల్లో పనులు ప్రారంభించాలన్నారు. రూ.167.48 కోట్లతో మంజూరు చేసిన 403 పనులను గడువులోగా పూర్తి చేయాలన్నారు. పురోగతిలో ఉన్న 277 పనులు ఆరు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. జల వనరులను సంరక్షించుకోవడంలో భాగంగా పంట కుంటలు, నీటి కుంటలు, ఇంకుడు గుంటలు విరివిగా తొవ్వాలని సూచించారు. చెరువులు, పైపులైన్ల మరమ్మతుల కొరకు జిల్లా పరిషత్ నుంచి రూ.9.94కోట్ల నిధులు మంజూరు చేయాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ లను కలెక్టర్ కోరారు. మరమ్మతులకు నిధులు కేటాయిస్తే గ్రామీణ ప్రాంత ప్రజలకు నేటి సరఫరా సజావుగా సాగుతుందని వివరించారు. ఇందు కొరకు తప్పనిసరిగా నిధుల కేటాయించాలన్నారు. ప్రస్తుతం 40 శాతమే కొళాయి కనెక్షన్ల ద్వారా తాగునీరు సరఫరా అవుతున్న నేపథ్యంలో తప్పనిసరిగా జలజీవన్ మిషన్ పనులు చేపట్టాలన్నారు. తాగునీటి పథకాల మరమ్మతులకు గ్రామపంచాయతీ నిధులు లేకుంటే మండల పరిషత్ నిధులను తప్పనిసరిగా కేటాయించాలన్నారు. సామాజిక మరుగుదొడ్లు జిల్లాలో 406 మంజూరు కాగా, 223 పూర్తి అయ్యాయని, వివిధ దశల్లో మిగిలిన వాటిని పూర్తిచేయాలని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో 18,288 గృహాలకు మరుగుదొడ్లు లేకపోవడం ఏమిటని ఆరా తీశారు. యుద్ధప్రాధిపతికన సంబంధిత గృహాలకు మరుగుదొడ్లు మంజూరు చేయాలన్నారు. 342 సామాజిక మరుగుదొడ్లను నిర్మించడానికి రూ.10.26 కోట్ల నిధులు మంజూరు చేయగా పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. 79 అంగన్వాడి కేంద్రాలలో సామాజిక మరుగుదొడ్లు నిర్మాణానికి రూ.28.4 లక్షలు నిధులు మంజూరయ్యాయన్నారు. వాడిన నీటిని శుద్ధి చేసే ప్లాంట్ ఏర్పాటు కొరకు అద్దంకి నియోజకవర్గంలోని మార్టూరు మండలం మార్టూరు గ్రామాన్ని ఎంపిక చేశామన్నారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సముద్రస్నానానికి వచ్చు పర్యాటకుల బద్రత పై జిల్లా ఎస్.పి పటిష్టబందోబస్తు...

- బీచ్‌లలో ఈత వేయడం నిషేధం
- మద్యం సేవించి ఎవరూ సముద్రంలోకి దిగరాదు
- బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా కఠినంగా వ్యవహరించాలి
- సూచించిన ప్రదేశాల్లో మాత్రమే యాత్రికులు స్నానాలు ఆచరించాలి

రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 17 : మద్యం సేవించి ఎవరూ కూడా సముద్రంలోకి దిగడానికి వీలులేదని, ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ హెచ్చరించారు. శుక్రవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ హాలులో బాపట్ల జిల్లా సముద్ర తీర ప్రాంతాల్లోని పోలీసు అధికారులతో ప్రత్యేకంగా సమీక్షా సమావేశం జిల్లా ఎస్పీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో బాపట్ల జిల్లా ప్రధానమైన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. పిడుగురాళ్ల నుండి వాడరేవు వరకు నిర్మిస్తున్న 167%ూ% జాతీయ రహదారి పనులు త్వరలోనే పూర్తికానున్నాయని తెలిపారు. ఆ రహదారి అందుబాటులోకి వస్తే తెలంగాణ రాష్ట్రం నుండి ఎక్కువ సంఖ్యలో పర్యాటకులు వాడరేవు, రామాపురం బీచ్ తదితర సముద్రతీరాలకు వచ్చే అవకాశం ఉందన్నారు. అలాగే సూర్యలంక సముద్ర తీరంలో పర్యాటకంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా నిజాంపట్నం వైపు నిర్మిస్తున్న రహదారి పూర్తయితే నిజాంపట్నం మండలంంలోని సముద్రతీరాలకు యాత్రికులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకొని, ఇటీవల చోటుచేసుకున్న విషాదకర ఘటనలు పునరావృతం కాకుండా, రాబోయే రోజుల్లో సముద్ర తీర ప్రాంతాల్లో పటిష్ట భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. భౌగోళికంగా చూసుకుంటే నిజాంపట్నం నుండి చిన్నగంజాం మండలం వరకు బాపట్ల జిల్లాకు విశాలమైన సముద్రతీరం ఉందని తెలిపారు. ఎక్కడపడితే అక్కడ యాత్రికులు సముద్రంలోకి దిగి స్నానాలు ఆచరించకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. చీరాలలోని వాడరేవు నుండి చిన్నగంజాం మండలంలోని పొట్టి సుబ్బయ్యపాలెం వరకు సుమారు 9 కిలోమీటర్ల సముద్రతీరం ఉందన్నారు. ఈ సముద్రతీరం వెంబడి రోడ్డు మార్గం ఉండడంతో యాత్రికులు వారికి నచ్చిన ప్రదేశంలో వాహనాలను ఆపి సముద్రంలో స్నానాలు ఆచరిస్తున్నారని తెలిపారు. తద్వారా అనేకమంది ప్రమాదాలకు గురైన సందర్భాలు ఉన్నాయన్నారు. వీటిని కట్టడి చేయడానికి పోలీస్ శాఖ సూచించిన ప్రదేశాల్లోనే యాత్రికులు స్నానాలు ఆచరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సూచించిన ప్రదేశాలు మినహా ఇతర ప్రదేశాల్లో యాత్రికులు సముద్రంలోకి దిగకుండా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. సముద్ర తీరాల్లో హెచ్చరిక బోర్డులు, సూచిక బోర్డులు యాత్రికులకు కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అడ్రెసింగ్ సిస్టం ద్వారా



ఎప్పటికప్పుడు యాత్రికులను అప్రమత్తం చేస్తూ ఉండాలన్నారు. సముద్రతీరం వెంబడి పెట్రోలింగ్ ముమ్మరం చేయాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ఎక్కడా కూడా మద్యం సేవించకుండా, మద్యం సేవించి ఎవరు సముద్రంలోకి దిగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సముద్ర తీర ప్రాంతాల్లో డ్రోన్లతో నిఘా ఉంచి ఎప్పటికప్పుడు పరిస్థితులను గమనిస్తూ ఉండాలన్నారు. నూతన ఏటివి వాహనాలను ఏర్పాటు చేసుకుని వాటితో తీరం వెంబడి గస్తీ నిర్వహిస్తూ అడ్రెసింగ్ సిస్టమ్ ద్వారా యాత్రికులను అప్రమత్తం చేస్తూ ఉండాలన్నారు. తీరం వెంట లైఫ్ జాకెట్లు, లైఫ్ బాయ్‌లతో గజఈతగాళ్లు, మెరైన్, స్థానిక పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సముద్రంలో పడవల ద్వారా కూడా గస్తీ నిర్వహించాలన్నారు. ఎవరైనా యాత్రికులు ప్రమాదానికి గురైతే వారిని రక్షించే విధంగా ఉండాలన్నారు. సముద్రతీరాల్లో నిఘా కోసం గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలతో పాటు మరికొన్ని నూతన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, దగ్గరలోనే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసుకుని అక్కడి నుండి ఎప్పటికప్పుడు పరిస్థితులను గమనిస్తూ సిబ్బందిని అప్రమత్తం చేయాలని తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి విచ్చేసి, స్థానికంగా ఉన్న రిసార్ట్స్, హెూటల్స్‌లో బస చేసి సముద్ర తీరాల్లో ఆహ్లాదకరంగా గడిపేందుకు వచ్చే యాత్రికులకు తగిన సూచనలు చేసి, సురక్షితమైన ప్రదేశాల్లో సముద్రంలోకి దిగి స్నానాలు ఆచరించే విధంగా చూసుకోవలసిన బాధ్యత సంబంధిత రిసార్ట్స్, హెూటల్స్ నిర్వహకులపై ఉందన్నారు. దానిని దృష్టిలో ఉంచుకొని అతిథులుగా వచ్చే యాత్రికులకు తగిన సూచనలు ఇచ్చేందుకు గైడ్‌లను, సముద్రతీరంలో స్నానాలు ఆచరించే ప్రదేశాల్లో గజఈతగాళ్లను ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ నెల 22వ తేదీ నుండి కార్తీక మాసం ప్రారంభం కానుండడంతో, శని, ఆది, సోమ వారాల్లో వేకువజాము నుండే భక్తులు సముద్ర తీరాలకు చేరుకుని పుణ్యస్నానాలు ఆచరించి పూజలు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. కనుక దానిని దృష్టిలో ఉంచుకొని తగిన విధంగా భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. సముద్రతీరంలో తీసుకుంటున్న భద్రతా చర్యలకు సంబంధించిన వివరాలను శుక్రవారం రోజునే తెలపాలని సూచించారు. ఇతర శాఖలను సమన్వయం చేసుకుంటూ భక్తులకు, యాత్రికులకు ఏటువంటి అసౌకర్యం తలెత్తకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏవైనా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుంటే సంబంధిత పోలీసు అధికారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రేపల్లె డిఎస్పీ ఏ. శ్రీనివాసరావు, బాపట్ల డిఎస్పీ జి. రామాంజనేయులు, చీరాల డిఎస్పీ ఎం.డి. మోయిన్, డిసిఅర్బి డిఎస్పీ బాల మురళీకృష్ణ, జిల్లా ఎస్బి ఇన్స్పెక్టర్ జి. నారాయణ, రేపల్లె రూరల్ సీఐ పి. సురేష్ బాబు, బాపట్ల రూరల్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాసరావు, చీరాల రూరల్ సీఐ శేషగిరిరావు, ఇంకొల్లు సీఐ వై. వి. రమణయ్య, నిజాంపట్నం, అడవులదీవి, చీరాల రూరల్, చిన్నగంజాం ఎస్సైలు పాల్గొన్నారు.



# బాలికా రక్షణ చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

## హెల్త్ ఎడ్యుకేటర్ నాగరాజు

/దేవరపల్లి

దేవరపల్లిమండలం యర్నగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారుబాలల హక్కులు గూర్చి బాల్యవివాహాల అనర్థాలు బాలల అక్రమ రవాణా ఫోక్సో వంటి చట్టాలగూర్చి హెల్త్ ఎడ్యుకేటర్ టి నాగరాజు కళాశాల విద్యార్థులకు వివరించారుకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఛత్రపతి శివాజీ అధ్యాపకులు టి నాగేశ్వరరావు కోట్ల రమేష్ సుజాత ఎంఎల్ హెచ్పీ ఎం శిరీష ఏఎన్ఎం కృష్ణకుమారి ఆశా సిబ్బంది జయలక్ష్మి రాణి భారతి ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు


# అనధికారికంగా మత్తుమాత్రాలు విక్రయలు ... లంచాలమత్తులో అధికారులు

## డ్రగ్స్ కు బలవుతున్న మైనర్లు, యువకులే వీరి టార్గెట్



రాయల్ జర్నలిజం (తెనాలి) అక్టోబర్ 17 : గుంటూరు జిల్లా, తెనాలి మండలం అంగలకుదురులోని మెడికల్ మరియు జనరల్ స్టోర్స్ లో అడ్డగోలుగా నిద్రమాత్రలు వంటి డ్రగ్స్ ను విక్రయిస్తూ మైనర్ లు, యువకుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాడన్న ఆరోపణలు తీవ్రస్థాయిలో వినిపిస్తున్నాయి. గత ముడుదు రోజుల క్రితం ఓ యువకునికి అనధికారికంగా విక్రయించిన మత్తు మాత్రలు మోతాదు మి0చడం తో ఆసుపత్రి పాలాయ్యాడన్న సమాచారం ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది, మత్తు మందులకు బానిసైన నానా హడావుడి చేయటంతో విషయం తెలుసుకున్న ఆ యువకుని తల్లి దండ్రులు, బందువులు, స్థానికులు ఆ షాప్ నిర్వాహకుని పై దాడికి తెగబడ్డారు. ఎలాంటి తప్పు మరోసారి జరగదని ప్రదేయపడుతూ అక్కడినుండి ఉడాయించాడు. ఎట్టిపరిస్తితుల్లో షోపు నిర్వాహకుడిని వదిలేది లేదని సంబందిత అదికారులకు ఫిర్యాదు చేయటం జరుగుతుందని బాదితుని బందువులు భీష్మిచుకున్నారు. పోలీసులు రంగప్రవేశం చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.





# హంతకునికి జీవిత ఖైదు తో పాటు ఎనిమిది వేల జరిమానా ఒంగోలు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి



రాయల్ జర్నలిజం (సంతమాగులూరు) అక్టోబర్ 17: సంతమాగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులోని నేరస్థుడు %ూ% కాలనీకి చెందిన రావూరి వెంకట నారాయణ అలియాస్ నారాయణకు జీవిత ఖైదు మరియు 8 వేల రూపాయల జరిమానా విధిస్తున్నట్లు ఒంగోలు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి ఏ.భారతీ శుక్రవారం తీర్పు వెలువరించారు. నేరస్థుడికి జైలు శిక్ష పడే విధంగా కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ నేరస్థులకు న్యాయస్థానంలో శిక్ష పడినప్పుడే బాధితులకు న్యాయం జరిగినట్లుంటుందని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. బాపట్ల సబ్ డివిజన్ పరిధిలోని సంతమాగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని స్థానిక ఎస్.టి కాలనీలో 2021 సంవత్సరం డిసెంబర్ 31న రావూరి వెంకట నారాయణ ఎలియాస్ నారాయణ (33) తన భార్యను అతి కిరాతకంగా హత్య చేశాడు. ఈ ఘటనపై అప్పటి పోలీస్ అధికారులు కేసు నమోదు చేసి, అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# పదకొండవ స్థానం నుండి మన జిల్లా మొదటి స్థానానికి చేరుకునేలా కృషి చేయాలి : కలెక్టర్ వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 17 : సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమంలో భాగంగా బాపట్లలో ఏర్పాటు చేసిన షాపింగ్ సందడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ వీక్షణ సమావేశం మందిరంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్, ఇంటిగ్రేటెడ్ గవర్నమెంట్ ఆన్లైన్ ట్రైనింగ్ ప్రోగ్రాం, ఈ పంట, స్వచ్ఛ భారత్ మిషన్ ఓడిఎఫ్ ప్లస్ అంశాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమంలో భాగంగా నిర్దేశిత కార్యక్రమాలను ప్రణాళిక ప్రకారం నూరు శాతం నిర్వహించి సంబంధిత డాక్యుమెంట్లను ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని ఆయన అధికారులకు సూచించారు. బాపట్లలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమంలో భాగంగా బాపట్లలో షాపింగ్ సందడి ఏర్పాటు చేయడమైనదని,
బాపట్ల ప్రజలు అందరూ షాపింగ్ సందడిని సందర్శించి వస్తువులను కొనుగోలు చేయాలని ఆయన తెలిపారు. షాపింగ్ సందడిలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ లో వచ్చే డిస్కౌంట్ తో పాటు అదనపు డిస్కౌంట్ లను అందించడమైనదని ఆయన తెలిపారు. 500 రూపాయలకు పైబడి కొనుగోలు చేసిన వారికి లక్కీ డిప్ ఉంటుందని ఆయన తెలిపారు. ఒక మంచి కార్యక్రమం ముగింపుకు వచ్చిందని అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇంటిగ్రేటెడ్ గవర్నమెంట్ ఆన్లైన్ శిక్షణ తరగతులను ప్రభుత్వ ఉద్యోగులు అందరూ వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. ప్లే స్టోర్ మొబైల్ యాప్ నుండి కర్మయోగి యాప్ ను డౌన్లోడ్ చేసుకొని శిక్షణా తరగతులు పూర్తి చేయాలన్నారు. బాపట్ల జిల్లా ఈ విషయంలో రాష్ట్రంలో 11వ స్థానంలో ఉన్నదని, ప్రతి ఉద్యోగి ఈ అవకాశాన్ని వినియోగించుకొని బాపట్ల ను మొదటి స్థానంలో ఉంచే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా బాపట్ల జిల్లాను ఓడిఎఫ్ ప్లస్ కింద ఉంచేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో విలేజ్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్బిఎం 2.0 ఎం ఐ ఎస్ యాప్ డౌన్లోడ్ చేసుకుని అందులోని అంశాలన్నింటినీ ఎస్ అని తెలిపిన మీదట ఓడిఎఫ్ ప్లస్ నిర్ధారణ వస్తుందని ఈ దిశగా అధికారులు పనిచేయాలని ఆయన తెలిపారు. ఓ డి ఎఫ్ ప్లస్ కింద రాష్ట్రం 18వ స్థానంలో ఉందని ఈ స్థానాన్ని మెరుగుపరచడానికి అధికారులు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ పంటను 100% పూర్తి చేయాలని, వాటిని సూపర్ చెక్ చేయాలని ఆర్డీవోలకు తాసిల్దార్లకు ఎంపీడీవోలకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ షోలం రాజు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ అనంతరాజు, ఏ ఏ ఓ అన్నపూర్ణ, ఎం ఐ ఎస్ అధికారి శిల్ప వీక్షణ సమావేశం ద్వారా రెవెన్యూ డివిజన్ అధికారులు, అన్ని మండల ఎంపీడీవోలు, ఎంఏవోలు, ఏ డి ఏ లు, ఎంఏవోలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పి.ఎం.ఎస్.ఎం.ఎ పకడ్బందీగా అమలు చేయాలి ... కలెక్టర్ వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 17 : ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. పి ఎం ఎస్ ఎం ఎ అమలు తీరుపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో నిర్వహించారు. గర్భిణులకు ప్రతినెల తొమ్మిదో తేదీన వైద్య పరీక్షలు విధిగా నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. నవ సమాజ నిర్మాణం కొరకు కేంద్ర ప్రభుత్వం ఈ ప్రక్రియను చేపట్టిందన్నారు. గర్భిణీల సమస్యలన్నీ పరిష్కరించడానికి ప్రభుత్వం నూతన విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. గర్భిణులకు బిపి, షుగర్, టీబీ, హెచ్ఐవి, హెపటైటిస్ బి పరీక్షలు నిర్వహించాలన్నారు. బాపట్ల జిల్లాలో ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయడం ముఖ్య ఉద్దేశం అన్నారు. అందులో భాగంగా గర్భిణులందరికీ నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ఓజి టిటిపి పరీక్షలు చేయాలన్నారు. అల్ట్రా సౌండ్స్ యంత్రాలు ప్రతి మండలంలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి స్పెషలిస్ట్ డాక్టర్లను అనుసంధానించాలన్నారు. ప్రతి నెలకు ఒకసారి పి హెచ్ సి, సి హెచ్ సి లో స్వచ్ఛందంగా వైద్య సేవలు అందించే వారిని ఆహ్వానించాలన్నారు. సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు గర్భిణీలకు అందాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్.విజయమ్మ, ఏపీ వివిపి డా.పద్మావతి, మహిళ శిశు సంక్షేమ శాఖ పిడి రాధా మాధవి, డిపిహెచ్ఎన్ఓ సుగుణ,



ఎన్.హెచ్.ఎం. ప్రేమపావని, తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణి మహిళలకు ఏడో నెల రాగానే గుండె పరీక్షలు తప్పనిసరి

రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 17 : మాతృ, శిశు మరణాలు అరికట్టాలని వైద్యాధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ సూచించారు. మాతృ, శిశు మరణాల నివారణ జిల్లా స్థాయి కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. కాన్పుల సమయంలో తల్లులు మృతి చెందకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. ప్రతి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలో క్షేత్రస్థాయిలో పనిచేసే వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అద్దంకి, వేటపాలెం మండలాలలో గడిచిన 10 నెలల్లో మూడు మాతృ మరణాలు సంభవించడంపై ఆయన సమీక్షించారు.




ఓ సంఘటనపై వైద్యాధికారి, ఏఎన్ఎంలపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల ప్రాణాల బాధ్యత వైద్యాధికారులపై ఉందన్నారు. నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. మాతృ మరణాలు ఎలా తగ్గించగలమో.. అలా ప్రయత్నం చేస్తూ...శ్రద్ధగా పనిచేయాలన్నారు. గర్భిణీలకు గుండె సమస్య ఉన్నట్లు గుర్తిస్తే తక్షణమే గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి వారిని తరలించాలన్నారు. గర్భిణి మహిళలకు ఏడో నెల రాగానే గుండె పరీక్షలు తప్పనిసరిగా చేయాలన్నారు. గర్భిణీలకు ఇచ్చే ఎన్ సి బి కార్డులను వైద్యాధికారులు నిరంతరం పరిశీలించాలన్నారు. వైద్య రంగంలో ప్రజల ప్రాణాలు రక్షించడం కీలక బాధ్యత అని వివరించారు. సమర్థంగా పనిచేయాలని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, ఏపీ వివిపి పద్మావతి, డిపిహెచ్ఎన్ఓ సుగుణ, వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ లిక్కర్ వ్యాపారంలో టిడిపి నేతలు

**జిల్లా ఎస్పీ కార్యాలయంలో పిర్యాదు చేసిన అనంతరం మీడియాతో మాజీ ఎంపీ భరత్**



**రాజమహేంద్రవరం, అక్టోబరు 17: న్యూస్**

అక్రమ లిక్కర్ వ్యాపారంలో రాజమండ్రి టిడిపి నేతల తీరును వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ ఎండగట్టారు. చర్యలకు డిమాండ్ చేసారు. ఈమేరకు శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ కార్యాలయానికి చేరుకొని, కొద్దిసేపు భైఠాయించారు. అనంతరం అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్ బిఎం మురళీకృష్ణకు రాజమండ్రిలో అక్రమ లిక్కర్ వ్యాపారంలో టిడిపి నేతల తీరుపై ఫిర్యాదు చేస్తూ, చర్యల కోసం వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా మాజీ ఎంపీ భరత్ మీడియాతో మాట్లాడుతూ రాజమండ్రిలో టిడిపి నేతల కనెక్షన్లతో మద్యం అక్రమంగా జరుగుతోందని అయన ఆరోపించారు. అక్రమ మద్యం వ్యాపారాన్ని రెగ్యులరైజ్ చేసే ప్రయత్నం చేస్తున్నారని భరత్ విమర్శించారు ఈ వ్యవహారంలో టిడిపి ఎమ్మెల్యేను భర్తరఫ్ చేయాలని సీఎం చంద్రబాబుక్ను డిమాండ్ చేసారు. మద్యం దుకాణదారులతో ఫోన్లో మాట్లాడిన నగర టిడిపి అధ్యక్షుడు మజ్జి రాంబాబు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఏ ఏ బ్రాండ్లకు ఎంతెంత వసూలు చేయాలో నిర్ణయించుకుంటున్నారు ఆ బ్రాండ్లు ఏంటో బయట పెట్టాలన్నారు. అక్రమ మద్యం వ్యాపారాన్ని లిమిటెడ్ కంపెనీగా మార్చేస్తున్నారని ఆయన విమర్శించారు. అక్రమాలకు బైలా రాసుకోవాలని అనుకోవడం దారుణమన్నారు. నకిలీ మద్యం తాగి జిఎస్ఎల్ ఆసుపత్రిలో ముగ్గురు యువకులు మృతి చెందారని, అందుకే రాజమండ్రిలో చలామణి అవుతున్న నకిలీ మద్యంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని భరత్ డిమాండ్ చేసారు. ఎక్సైజ్ అధికారులకు ఎన్ని కేసులు ఇవ్వాలో కూడా టిడిపి నేతల ఆధ్వర్యంలో సిండికేట్ నిర్ణయం చేస్తోందని ఆయన అన్నారు. అందుకే ఎక్సైజ్ అధికారులు ప్రేమేయంపై కూడా విచారణ చేయాలని భరత్ డిమాండ్ చేసారు

# భారత ప్రభుత్వం సమాచార & ప్రసార మంత్రిత్వ శాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్





సీబీసీ ఆధ్వర్యంలో గుంటూరులో స్వచ్ఛోత్సవ్ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ గుంటూరు క్షేత్ర కార్యాలయం గుంటూరులోని ప్రభుత్వ అనుబంధ పాఠశాలల్లో రెండు రోజులపాటు "స్వచ్ఛత హీ సేవా" కార్యక్రమాలలో భాగంగా స్వచ్ఛోత్సవాలను నిర్వహించింది. %ూనా% 2025 మరియు స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలలో భాగంగా సీబీసీ గుంటూరు కార్యాలయం నిర్వహించిన ఈ కార్యక్రమాలలో గుంటూరులోని సిల్వనస్ స్టాల్ గర్ల్స్ స్కూల్ మరియు లూర్ద్స్ హైస్కూల్‌లకు చెందిన వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి అడుగులోనూ స్వచ్ఛతను ఆచరిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఆర్. రమేశ్ చంద్ర విద్యార్థులకు పిలుపునిచ్చారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచడం కూడా విద్యార్థుల బాధ్యతేనని ఆయన గుర్తుచేశారు. పరిశుభ్రమైన పాఠశాలలు, శుభ్రతపరమైన అలవాట్లు విద్యార్థుల శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని రమేశ్ చంద్ర పేర్కొన్నారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాల భాగంగా, సీబీసీ గుంటూరు లూర్ద్స్ హై స్కూల్‌లో క్విజ్ పోటీలు, అలాగే స్టాల్ గర్ల్స్ హై స్కూల్‌లో శుభ్రతా కార్యక్రమాలు నిర్వహించింది. క్విజ్ విజేతలు మరియు శుభ్రతా కార్యక్రమాలలో పాల్గొన్న వాలంటీర్లకు సీబీసీ అధికారి రమేశ్ చంద్ర బహుమతులు ప్రదానం చేసారు. స్వచ్ఛ ఆంధ్ర మరియు స్వచ్ఛ భారత్ లక్ష్యాల సాధనలో భాగంగా విద్యార్థులు తమ పాఠశాల ప్రాంగణంలో కనీసం రెండు గంటల పాటు



స్వచ్ఛందంగా శుభ్రతా కార్యక్రమాలలో పాల్గొంటామని స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. స్టాల్ గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పి. ఆనంద కుమారి మరియు లూర్ద్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎం. బాలశౌరి, పాఠశాల అధ్యాపకులు తమ తమ పాఠశాలల ప్రాంగణాలలో నిర్వహించిన %ూనా% 2025 కార్యక్రమాలలో సీబీసీ సిబ్బంది సి హెచ్ కోటేశ్వర రావు, డి. సత్య శివప్రసాద్ లతో కలిసి శ్రమదానం చేశారు.

# పెరుగుతున్న భక్తులకు అనుగుణంగా సౌకర్యాలు: ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్




మోపిదేవి,
మోపిదేవి పుణ్యక్షేత్రానికి రోజురోజుకు పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శుక్రవారం సుప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం ఎదుట ఉన్న స్వామి వారి కోనేరు ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం సీజీఎఫ్ నిధులు రూ.కోటి ఇరవై లక్షలతో నూతనంగా కేశ ఖండనశాల, టాయిలెట్స్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ వేద మంత్రోచ్చారణల మధ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోపిదేవి దేవస్థానంలో భక్తుల సౌకర్యాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి ప్రతి రోజు పెద్దసంఖ్యలో తరలివస్తున్న భక్తుల కోసం ఇప్పటికే చేపట్టిన భక్తుల కోసం గదులు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి కావచ్చినట్లు తెలిపారు. ఇంకా భక్తుల కోసం దాతలు ముందుకు వస్తే వారి పేరుతో గదులు, కాటేజీలు నిర్మించే అవకాశం కల్పిస్తామని తెలిపారు. సోలార్ విద్యుత్ ఏర్పాటుకు దాతలు సహకరించి దేవస్థానం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ప్రోత్సాహంతో భక్తులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. తొలుత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ దర్శించుకున్నారు. ఆలయ ఆవరణలోని నాగపుట్టలో పాలు పోసి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు బుద్దు పవన్ కుమార్ శర్మ, నౌడూరి విశ్వనాథ సుబ్రహ్మణ్య శర్మ, ముఖ్య అర్చక బుద్దు సతీష్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనను డిప్యూటీ కమిషనర్ శ్రీరామ వరప్రసాదరావు ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాగులచవితి ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించారు. కాంట్రాక్టర్ శీలం అనిల్ ఏర్పాట్లను పర్యవేక్షించగా, కార్యక్రమంలో ఎంపీపీ రావి దుర్గావాణి, జడ్పీటీసీ సభ్యులు మెడబలిమి మల్లికార్జునరావు, ఆలయ సూపర్నెండెంట్ అచ్యుత మధుసూదన రావు, ఎంపీడీఓ జంగం స్వర్ణ భారతి, సర్పంచ్ నందిగం మేరీ రాణి, దివి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెరకనపల్లి నరేష్, పీఏసీఎస్ చైర్మన్లు యర్రంశెట్టి సుబ్బారావు, కోసూరు నాగమల్లేశ్వరరావు, పరుచూరి శ్రీనివాసరావు, నాదెళ్ల శరత్ చంద్ర బాబు, బళ్లా సీతారామ ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు సనకా వెంకట రాజేష్ బాబు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నడకుదిటి జనార్ధనరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్, బిజెపి మండల అధ్యక్షులు సనకా ప్రశాంత్, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రావి రత్నగిరి, కోసూరు శివాజీ, మాజీ ఎంపీపీ మోర్ల జయలక్ష్మి, కోసూరు శివనాగమల్లేశ్వర రావు, యక్కటి నగేష్, గరికిపాటి కృష్ణ ప్రసాద్, జొన్నలగడ్డ రామకృష్ణ ప్రసాద్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కామిశెట్టి వెంకట సురేష్ బాబు, మాజీ ఉప సర్పంచ్ కోసూరు రామాంజనేయులు, బాదర్ల లోలాక్షుడు, రేపల్లె నాగేంద్రబాబు,



యక్కటి రామాంజనేయులు, వీఆర్వో బొడ్డు శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ యక్కటి హనుమాన్ ప్రసాద్, బడే రామకృష్ణ, కూరేటి రాఘవేంద్రరావు, కోసూరు మునీంద్ర, ఆలయ సిబ్బంది తోట చెన్నకేశవులు, బర్మా ప్రసాద్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకి మరో భారీ పెట్టుబడి.. మళ్లీ విశాఖపట్నానికే, రూ.2,172 కోట్లతో ప్రాజెక్ట్



విశాఖపట్నం : విశాఖపట్నంలో మరో భారీ పెట్టుబడి రానుంది. ప్రముఖ నిర్మాణ సంస్థ కె.రహేజా కార్పొరేషన్, ఐటీ కంపెనీల కోసం రూ.2,172.26 కోట్ల పెట్టుబడితో వాణిజ్య, నివాస భవనాలను నిర్మించనుంది. మధురవాడ ఐటీ హిల్‌లో 27.10 ఎకరాల భూమిని కోరింది. ఈ ప్రాజెక్టుతో దాదాపు 9,681 మందికి ఉపాధి లభించనుంది. విశాఖపట్నం ఐటీ రంగం మరింతగా అభివృద్ధి చెందనుంది. రాబోయే రోజుల్లో మరికొన్ని పెట్టుబడులు వస్తాయని చెబుతున్నారు.ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ పెట్టుబడి వచ్చింది. విశాఖపట్నంలో ప్రముఖ నిర్మాణ సంస్థ కె.రహేజా కార్పొరేషన్ భారీ పెట్టుబడులు పెట్టనుంది. ఐటీ సంస్థలకు అవసరమైన వాణిజ్య, నివాస భవనాలను నిర్మించడానికి ఈ సంస్థ ఆసక్తి చూపింది. దీనికోసం రూ.2,172.26 కోట్ల పెట్టుబడి పెట్టాలని నిర్ణయించింది. ఈ ప్రాజెక్టు కోసం మధురవాడ ఐటీ హిల్ నంబరు–3లో 27.10 ఎకరాల భూమిని కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరింది. ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 9,681 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని రహేజా సంస్థ తన ప్రతిపాదనల్లో తెలిపింది.విశాఖపట్నంలో గూగుల్ సంస్థ ఏఐ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. అలాగే మరికొన్ని ఐటీ కంపెనీలు కూడా ఇక్కడ కార్యాలయాలు ప్రారంభించనున్నాయి. ఆ సంస్థలకు ఆఫీస్ స్పేస్ అవసరం ఉంటుంది. ఇప్పటికే ఈ కంపెనీలకు అవసరమైన కార్యాలయ స్థలాన్ని సమకూర్చడం ప్రభుత్వ ప్రాధాన్యతగా మారింది. ప్రస్తుతం, మిలీనియం టవర్ 1, 2లలో ఉన్న సుమారు 6 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటి ప్రముఖ సంస్థలకు కేటాయించారు. కొత్తగా వచ్చే కంపెనీల కోసం రహేజా సంస్థ రెండు దశల్లో దాదాపు 28.65 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో కార్యాలయ స్థలాన్ని అందుబాటులోకి తీసుకురానుంది. కొత్తగా రాబోయే ఐటీ కంపెనీల అవసరాలను తీర్చడానికి, రహేజా సంస్థ పెద్ద ప్రాజెక్టును చేపట్టాలని భావిస్తోంది.రహేజా సంస్థ తన ప్రతిపాదనలో భాగంగా, 2028 నాటికి వాణిజ్య భవనాలను, 2030 నాటికి నివాస సముదాయాలను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. మొదటి దశ పనులకు రూ.663.42 కోట్లు ఖర్చు చేసి, 9.59 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణాన్ని అందుబాటులోకి తీసుకురానుంది. రెండో దశలో, 2031 నాటికి వాణిజ్య భవనాలను, 2035 నాటికి నివాస సముదాయాలను పూర్తి చేయాలని యోచిస్తోంది. దీనికోసం రూ.1,418.84 కోట్లు వెచ్చించి, 19.06 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణాన్ని అభివృద్ధి చేయనుంది.ఈ ప్రతిపాదన ప్రకారం, సంస్థ రెండు దశల్లో భారీ నిర్మాణ ప్రాజెక్టులను చేపట్టనుంది. మొదటి దశలో, వాణిజ్య భవనాల నిర్మాణం 2028 నాటికి పూర్తవుతుంది. అదేవిధంగా, నివాస సముదాయాల ప్రాజెక్టును 2030 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. రెండో దశలో, వాణిజ్య భవనాలను 2031 నాటికి పూర్తి చేయాలని, నివాస సముదాయాలను 2035 నాటికి పూర్తి చేయాలని సంస్థ పేర్కొంది. రహేజా సంస్థ తన నిర్మాణ ప్రణాళికలను రెండు దశలుగా విభజించి.. ఈ ప్రాజెక్టును నిర్దిష్ట కాలపరిమితుల్లో పూర్తి చేయాలని భావిస్తోంది. మొత్తం మీద కొద్ది రోజులుగా విశాఖపట్నానికి పెట్టుబడులు వరుసగా వస్తున్నాయి.

# నట్టింట్లో తల్లి మృతదేహం.. నగల కోసం కుమార్తెల కొట్లాట..

హైదరాబాద్: సూర్యాపేట జిల్లాలో సభ్య సమాజం సిగ్గుతో తల వంచుకునే సంఘటన వెలుగు చూసింది. పెంచి, పెద్ద చేసి.. కోట్ల రూపాయల పంచి ఇచ్చిన తల్లికి.. అంత్యక్రియల ఖర్చు భరించడానికి ఆమె బిడ్డలకు మనసు రాలేదు. ఇద్దరు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తూ.. నట్టింట్లోనే మూడు రోజుల పాటు కన్నతల్లి మృతదేహాన్ని వదిలేశారు. స్థానికులు వారికి నచ్చజెప్పాలని ప్రయత్నించినా లాభం లేకుండా పోయింది. చివరకు పోలీసులు జోక్యం చేసుకోవడంతో.. అంత్యక్రియలు నిర్వహించారు. కుమార్తెలు ప్రవర్తించిన తీరు ప్రతి ఒక్కరిని విస్మయానికి గురి చేసింది. సాధారణంగా ఆడపిల్లలకు కన్నవారి మీద అభిమానం కాస్త ఎక్కువగా ఉంటుంది. పెళ్లై అత్తారింటికి వెళ్లినా సరే.. కన్న వారి కోసం ఆలోచిస్తారు. తమకు చేతనైన రీతిలో ఆదుకుంటారు. అందుకే చాలా మంది తల్లిదండ్రులు కొడుకులు లేకపోయినా బాధపడరు. ఇప్పుడు మనం చెప్పుకోబోయే మాతృమూర్తి కూడా అలానే భావించింది. ఇద్దరూ ఆడపిల్లలే జన్మించినా.. బాధపడలేదు. వారిని అల్లారుముద్దుగా పెంచి పెద్ద చేసి.. మంచి సంబంధాలు చేసి వివాహం చేసింది. ఆ తర్వాత కూడా కుమార్తెలిద్దరికి కూడా కోటి రూపాయల ఆస్తి పంచి ఇచ్చింది. మిగిలిన నగదు, బంగారాన్ని తన దగ్గర పెట్టుకుంది. ఇదిలా ఉండగా మూడు రోజుల క్రితం ఆమె చనిపోయింది. ఎంతో ప్రేమగా పెంచి పెద్ద చేయడమే కాక.. కోటి రూపాయలు ఆస్తి పంచిస్తే.. చివరకు ఆ తల్లికి అంత్యక్రియలు చేయడానికి కుమార్తెలిద్దరికి చేతులు రాలేదు. పోటీలు పెట్టుకుని తల్లి మృతదేహాన్ని మూడు రోజుల పాటు అలానే ఉంచారు. చివరకు పోలీసులు ఎంట్రీ ఇవ్వడంతో.. అంత్యక్రియలు నిర్వహించారు. ఆస్తి కోసం అమ్మని వదిలేసిన ఆ కుమార్తెల మీద గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ విషాదకర సంఘటన సూర్యాపేట జిల్లా, ఆత్మకూరు(ఎస్) మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పొదిల నరసమ్మ(85)కు వెంకటమ్మ, కళమ్మ అని ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భర్త కొన్నాళ్ల క్రితమే చనిపోగా.. ఆమె ఒంటరిగా ఉండేది. ఈ క్రమంలో తన దగ్గరున్న ఆస్తిలో కుమార్తెలకు కోటి రూపాయల మేర పంచి ఇచ్చింది. మిగతా నగదు, బంగారాన్ని తన వద్దే ఉంచుకుంది. ఇదిలా ఉండగా.. కొన్ని రోజుల క్రితం నరసమ్మ అనారోగ్యం పాలైంది. ఈక్రమంలో తన దగ్గర ఉన్న డబ్బు, బంగారాన్ని చిన్న కుమార్తె కళమ్మ వద్ద దాచింది. అనారోగ్యానికి చికిత్స తీసుకుంటూ.. మూడు రోజుల క్రితం తుది శ్వాస విడిచింది.అయితే కన్నతల్లికి అంత్యక్రియలు చేయాల్సిన కుమార్తెలు.. మిగిలిన ఆస్తి కోసం ఒకరిని ఒకరు దూషించుకోవడం ప్రారంభించారు. చనిపోవడానికి ముందు తల్లి.. కళమ్మ వద్ద దాచిన మొత్తంతో అంత్యక్రియలు నిర్వహించాలని పెద్ద కుమార్తె వెంకటమ్మ భావించింది. అదే విషయాన్ని చెల్లికి చెప్పింది. కానీ కళమ్మ అందుకు ఒప్పుకోలేదు. ఎంత దారుణం అంటే తల్లి మృతదేహం వద్దకు వస్తే అంత్యక్రియల ఖర్చు భరించాల్సి వస్తుందని భావించి.. డెడ్‌బాడీ వద్దకు కూడా రాలేదు కళమ్మ.ఇటు వెంకటమ్మ కూడా తనకేం సంబంధం లేదని వదిలేసింది. అలా అక్కాచెల్లెళ్ల గొడవ కారణంగా మూడు రోజులుగా తల్లికి అంత్యక్రియలు చేయకుండా.. ఆమె మృతదేహాన్ని ఇంటి వద్దే ఉంచారు. స్థానికులు నచ్చజెప్పేందుకు ప్రయత్నించినా లాభం లేకుండా పోయింది. చివరకు పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామానికి చేరుకుని కుమార్తెలిద్దరితో మాట్లాడి.. అంత్యక్రియలు పూర్తి చేయించారు. వీరి ప్రవర్తన చూసిన గ్రామస్తులు.. కోటి రూపాయల ఆస్తి పంచినా.. కాటికి పంపేందుకు ఖర్చు చేయడానికి వీరికి మనసు రాలేదు.. ఇలాంటి పిల్లలు ఎవరికి ఉండకూడదు అని చర్చించుకుంటున్నారు.

# ఏపీలో స్కూల్, కాలేజీ విద్యార్థులకు శుభవార్త..

## వారికి రూ.10వేల నుంచి రూ.14,600 వరకు ఇస్తారు, దరఖాస్తు చేస్కోండి



అమరావతి : దివ్యాంగ విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఉన్నత విద్య కోసం కేంద్రం అందిస్తున్న జాతీయ ఉపకార వేతనాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. 9, 10, ఇంటర్ చదువుతున్న విద్యార్థులు ఈ ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవచ్చు. వివిధ వైకల్యాలున్న విద్యార్థులకు వారి అవసరాలకు తగినట్లుగా వేర్వేరు మొత్తాలలో ఉపకార వేతనాలు అందిస్తున్నారు. ఈ ఉపకార వేతనానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ప్రభుత్వం దివ్యాంగ విద్యార్థుల చదువుకు అన్ని విధాలా తోడ్పాటు అందిస్తోంది. గత బకాయిలు చెల్లించి, సిబ్బందిని నియమించి, అవసరమైన వసతులు కల్పిస్తోంది. ఉన్నత విద్య కోసం కేంద్రం అందిస్తున్న జాతీయ ఉపకార వేతనాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. 9, 10, ఇంటర్ చదువుతున్న విద్యార్థులు ఈ ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలని కోరుతున్నారు. పాఠశాలలు, కళాశాలల్లో పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించింది. విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులను అందుబాటులోకి తెచ్చింది. ఈ ఉపకార వేతనం ద్వారా విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి, మంచి భవిష్యత్తును నిర్మించుకోవచ్చు. ఉన్నత చదువులకు ఆర్థికంగా సహాయపడుతుంది. దివ్యాంగులైన విద్యార్థులకు జాతీయ ఉపకార వేతనాలు అందించేందుకు ప్రభుత్వం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తోంది. 9, 10 తరగతులు, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందవచ్చు. ఈ ఉపకార వేతన పథకం ద్వారా దివ్యాంగులైన విద్యార్థుల చదువుకు ఆర్థిక చేయూత అందించడమే ప్రభుత్వ లక్ష్యం. వివిధ రకాల వైకల్యాలున్న విద్యార్థులకు వారి అవసరాలకు తగినట్లుగా వేర్వేరు మొత్తాలలో ఉపకార వేతనాలు అందిస్తున్నారు. సాధారణ వైకల్యం ఉన్నవారికి ఏడాదికి రూ.9 వేలు, మనోవైకల్యంతో బాధపడేవారికి రూ.11 వేలు, దృష్టి లోపం గల వారికి రూ.12,400, కేజీబీవీల్లో చదువుతున్న విద్యార్థినులకు రూ.14,600 చొప్పున ఉపకార వేతనం అందజేస్తారు. పాత దరఖాస్తులను పునరుద్ధరించడంతో పాటు, కొత్త దరఖాస్తులను కూడా ఆన్‌లైన్‌లోనే స్వీకరిస్తున్నారు. ఈ మేరకు అర్హులైన దివ్యాంగ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ఎన్ఎస్‌పీ (https:/ /scholarships .gov.in/Students) పోర్టల్ ద్వారా జాతీయ ఉపకార వేతనాలు అందిస్తోంది. ఈ ఉపకార వేతనాలు పొందడానికి ఈ నెలాఖరు వరకు గడువు ఉంది. దివ్యాంగులు ఆధార్‌తో పాటు, బ్యాంకు ఖాతాకు అనుసంధానమైన సెల్‌ఫోన్ నంబరుతో దరఖాస్తు చేసుకోవాలి. ఈ ఉపకార వేతనం దివ్యాంగ విద్యార్థులకు ఆర్థికంగా ఎంతో ఉపయోగపడుతుంది. ప్రభుత్వం సమగ్ర శిక్షా ద్వారా అందించే భృతితో పాటు, కేంద్ర ప్రభుత్వం ఎన్ఎస్‌పీ పోర్టల్ ద్వారా ఈ జాతీయ ఉపకార వేతనాలను అందిస్తోంది. ఈ ఉపకార వేతనం కోసం అర్హులైన దివ్యాంగ విద్యార్థులు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ పథకం గురించి అవగాహన కల్పించడానికి భవిత కేంద్రాలు, పాఠశాలల్లోని ప్రత్యేక ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. ఈ జాతీయ ఉపకార వేతనం ద్వారా దివ్యాంగ విద్యార్థులు ఆర్థికంగా లబ్ధి పొందుతారు. అర్హులైన వారు ఈ ఉపకార వేతనం కోసం దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. మరిన్ని వివరాలకు సహిత విద్య జిల్లా సమన్వయకర్తలను సంప్రదించాలని సూచిస్తున్నారు.

# విజయవాడ దుర్గమ్మకు ఖరీదైన కానుకలు..

## ఏకంగా రూ.2కోట్ల ఆభరణాలు అందజేసిన జ్యువెలరీ షాప్



అమరావతి : విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మకు కీర్తిలాల్ జ్యువెలరీ వారు సుమారు రూ. 2 కోట్ల విలువైన వజ్రాల ఆభరణాలను కానుకగా అందించారు. 2026 క్యాలెండర్, భవానీ దీక్షా విరమణల షెడ్యూల్ విడుదలయ్యాయి. ధన త్రయోదశి, దీపావళి వేడుకలతో పాటు కార్తీక మాసం ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరుగుతాయి. డిసెంబర్ 4న కలశజ్యోతి, 11–15 వరకు దీక్షా విరమణలు ఉంటాయి. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మకు భారీగా ఆభరణాలు కానుకలుగా అందజేశారు. వజ్రాలతో కూడిన బంగారు ఆభరణాలను కీర్తిలాల్ జ్యుయలరీ నిర్వాహకులు గురువారం రాత్రి అందించారు. సూర్య చంద్రుల ఆభరణాలు, ముక్కుపుడక, బులాకీ, బొట్టు, సూత్రాలు, గొలుసు, కంఠాభరణాలు వంటి వాటిని దేవస్థానం ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఆలయ ఈవో శీనానాయక్‌లకు ఆలయ ప్రాంగణంలో అందజేశారు. ఈ ఆభరణాలను 531 గ్రాముల బంగారంతో, వజ్రాలు పొదిగి తయారు చేయించారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు గవర్నర్ సతీమణి లక్ష్మీరవి, మాజీ ఎంపీలు గోకరాజు గంగరాజు, కనుమూరి బాపిరాజు, కీర్తిలాల్ జ్యుయలరీ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ దంపతులు పాల్గొన్నారు. కీర్తిలాల్ జ్యుయలరీ సంస్థ దుర్గమ్మకు సమర్పించిన కానుకల విలువ సుమారు రూ.2 కోట్లు ఉంటుందని చెబుతున్నారు.విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం 2026 నూతన క్యాలెండర్‌ను ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ ఆవిష్కరించారు. భవానీ దీక్షా విరమణల షెడ్యూల్‌ను కూడా విడుదల చేశారు. ఈ నెల 23వ తేదీన దుర్గమ్మ గాజుల అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. భక్తుల సౌకర్యార్థం ఈ సమాచారాన్ని అందిస్తున్నామని వారు తెలిపారు. ఈ నెల 19న ధన త్రయోదశి సందర్భంగా శ్రీ మహాలక్ష్మి యాగం, 20న దీపావళి సందర్భంగా శ్రీ ధనలక్ష్మీ పూజ, దీపాలంకరణ, బాణాసంచా వెలిగించడం వంటి కార్యక్రమాలు జరుగుతాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని అందంగా దీపాలతో అలంకరిస్తారు. ఆ రోజు రాత్రి 7 గంటల నుంచి అమ్మవారి ప్రధాన ఆలయంతో పాటు ఉపాలయాలన్నీ మూసివేస్తారు.కార్తీక మాసం పురస్కరించుకుని, ఈ నెల 22 నుంచి వచ్చే నెల 20 వరకు మల్లేశ్వరస్వామి వారి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తారు. దుర్గమ్మ సన్నిధిలో మండల, అర్ధమండల దీక్షలు నవంబర్ 1, 21 తేదీల నుంచి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 4న కలశజ్యోతి ఉత్సవం, డిసెంబర్ 11 నుంచి 15 వరకు భవానీ దీక్ష విరమణలు జరుగుతాయి. ఈ ఐదు రోజుల పాటు ఆలయంలో అన్ని ఆర్జిత సేవలు నిలిపివేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. డిసెంబర్ 15న మహా పూర్ణాహుతితో దీక్షా విరమణలు ముగియనున్నాయి. భక్తులు ఈ విషయాన్ని గమనించి, సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ఏపీలో కౌలు రైతులకు పండగే.. రెడీగా ఉండండి, ఎన్నాళ్లకెన్నాళ్లకు.. కీలక నిర్ణయం



అమరావతి :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కౌలు రైతులకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను అందించే కీలక నిర్ణయం తీసుకుంది. దీని ద్వారా భూములు లేని కౌలు రైతులు కూడా ప్రభుత్వ పథకాలు, రాయితీలు పొందగలుగుతారు. వెబ్‌లాండ్ ఆధారంగా భూముల వివరాలను అనుసంధానం చేస్తూ, దేశంలోనే తొలిసారిగా ఈ సంక్షేమ విధానాన్ని అమలు చేయనున్నారు. ఈ–పంటలో నమోదు చేసుకోవాలని రైతులను కోరుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. కౌలు రైతులకు ప్రత్యేక గుర్తింపు సంఖ్య ఇవ్వడానికి సిద్ధమవుతోంది. దీనివల్ల భూములు లేని కౌలు రైతులు కూడా ప్రభుత్వ పథకాలు, రాయితీలు పొందగలుగుతారు. ఇప్పటివరకు కేంద్రం సొంత భూములున్న రైతులకు మాత్రమే ఈ గుర్తింపు సంఖ్య ఇస్తోంది. వెబ్‌లాండ్ ఆధారంగా రైతుల భూముల వివరాలను అనుసంధానం చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు వ్యవసాయశాఖ కౌలు రైతుల గుర్తింపుపై దృష్టి పెట్టింది. ఇప్పటికే పలు సమావేశాలు నిర్వహించి, దీనికి సంబంధించిన విధివిధానాలను ఖరారు చేశారు. సాంకేతిక పరీక్షలు పూర్తయ్యాక ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. వ్యవసాయశాఖ ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, అగ్రిస్టాక్ కేంద్ర అధికారి రాజీవ్ చావ్లా, కేంద్ర సాంకేతిక సలహాదారు సమర్థరామ్, రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి, వ్యవసాయ, ఉద్యానశాఖ డైరెక్టర్లు మనజీర్ జిలాని, కె.శ్రీనివాసులు అధికారులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కౌలు రైతు రిజిస్ట్రీకి సంబంధించిన ముఖ్యమైన వివరాలను చర్చించారు. దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో కౌలు రైతులకు సంక్షేమ పథకాలు అందేలా విధానాలు రూపొందించినట్లు రాజశేఖర్ తెలిపారు. సీసీఆర్‌సీ కార్డులు ఉన్న రైతులు గడువులోగా ఈ–పంటలో నమోదు చేసుకోవాలని వ్యవసాయశాఖ డైరెక్టర్ మనజీర్ జిలాని సూచించారు.ఈ కొత్త విధానం ద్వారా కౌలు రైతులు కూడా భూములున్న రైతులతో సమానంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందగలుగుతారు. ఇది కౌలు రైతులకు ఎంతో మేలు చేస్తుందని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ–పంటలో నమోదు చేసుకోవడం ద్వారా కౌలు రైతుల వివరాలు ప్రభుత్వానికి అందుబాటులోకి వస్తాయి. దీనివల్ల వారికి అవసరమైన సహాయం అందించడం సులభతరం అవుతుంది. సీసీఆర్‌సీ కార్డులు కలిగిన రైతులు గడువులోగా ఈ–పంటలో నమోదు చేసుకోవాలని వ్యవసాయశాఖ డైరెక్టర్ మనజీర్ జిలాని సూచించారు. కౌలు రైతులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు. ఈ ప్రత్యేక గుర్తింపు సంఖ్యతో కౌలు రైతులు కూడా ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందుతారు. భూములున్న రైతులతో సమానంగా వీరికి కూడా అవకాశాలు కల్పించాలని ప్రభుత్వ భావిస్తోంది. కేంద్రం ప్రస్తుతం భూ యజమానులకే ఈ గుర్తింపు సంఖ్యను అందిస్తోంది. కౌలు రైతులకు గుర్తింపు సంఖ్య ఎలా ఇవ్వాలి, ఎలాంటి నిబంధనలు పాటించాలి అనే దానిపై చర్చించారు. సాంకేతికపరంగా అన్ని పరీక్షలు పూర్తయిన తర్వాత ఈ గుర్తింపు సంఖ్య జారీ ప్రక్రియను ప్రారంభిస్తారు. మొత్తం మీద ఏపీ ప్రభుత్వం కౌలు రైతులకు కూడా ఈ ప్రత్యేక గుర్తింపు సంఖ్యను ఇచ్చేందుకు కసరత్తు చేస్తోంది.

# ఏపీ గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులకు గుడ్‌న్యూస్..



అమరావతి : గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలపై అధికారులతో జేఏసీ ప్రతినిధులు సమావేశమయ్యారు. నోషనల్ ఇంక్రిమెంట్లు, ఆన్‌లైన్ సెలవు విధానం, హార్డ్‌వేర్ సమస్యలపై చర్చించారు. ఇంటింటికీ సేవలు అందించాలనే ప్రతిపాదనపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉద్యోగుల పదోన్నతులపై 10 మంది మంత్రులతో ఉప సంఘం కూడా ఏర్పాటు చేశారు. ఈ మంత్రుల కమిటీ ప్రమోషన్లపై సమగ్ర అధ్యయనం చేసి నివేదిక అందిస్తుంది.ఆంధ్రప్రదేశ్ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలపై ఆ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్, సంచాలకులు శివప్రసాద్ ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులతో సచివాలయంలో సమావేశమయ్యారు. నోషనల్ ఇంక్రిమెంట్ల అంశం ఆర్థికశాఖ పరిశీలనలో ఉందని కార్యదర్శి తెలిపారు. ఉద్యోగులకు సెలవులు మంజూరులో ఇబ్బందులు లేకుండా ఆన్‌లైన్ విధానం తెస్తామని హామీ ఇచ్చారు. ఈ ఆన్‌లైన్ విధానం ఉద్యోగులకు మరింత సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఉద్యోగుల సమస్యలను చర్చించారు. ముఖ్యంగా, నోషనల్ ఇంక్రిమెంట్ల విషయంలో ఆర్థికశాఖ పరిశీలనలో ఉందని కార్యదర్శి కాటమనేని భాస్కర్ వివరించారు. ఇది ఉద్యోగులకు జీతంలో అదనపు ప్రయోజనం కల్పించే అంశం.గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు సెలవుల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే, అధికారులు గడువులోగా నిర్ణయం తీసుకోవాలి. లేదంటే సెలవు మంజూరైనట్లే పరిగణిస్తారు. హార్డ్‌వేర్ సమస్యలను పరిష్కరించడానికి కొత్త పరికరాలు కొనుగోలు చేయడానికి రాష్ట్ర టెక్నికల్ సర్వీసెస్ (ఏటీటీఎస్)ని కోరారు. దీనికి అవసరమైన బడ్జెట్‌ను ప్రభుత్వం కేటాయించిందని జేఏసీ నేతలకు తెలిపారు.ఇంటింటికీ సేవలు అందించాలనే ప్రతిపాదనపై జేఏసీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. తమను వాలంటీర్లలా చూస్తున్నారని, ఈ బాధ్యతల నుంచి తమను తప్పించాలని వారు కోరారు. అయితే, ప్రజల ఇంటి వద్దకే సేవలు అందించడమే సచివాలయాల ఏర్పాటు ముఖ్య ఉద్దేశమని అధికారులు స్పష్టం చేశారు. ఉద్యోగుల పదోన్నతులు, ఇతర సమస్యలపై ప్రభుత్వం పది మంది మంత్రులతో ఉప సంఘం ఏర్పాటు చేసిందని కార్యదర్శి గుర్తు చేశారు. ఉద్యోగుల సమస్యలపై 30-45 రోజులకు ఒకసారి సమావేశమై చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు.గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ పదోన్నతుల ప్రక్రియపై సమగ్రంగా అధ్యయనం చేయడానికి, ఒక మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ ఉప సంఘంలో మొత్తం 10 మంది మంత్రులు సభ్యులుగా ఉన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పాటు, మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, నారాయణ, అనిత, డీఎస్‌బీవీస్వామి, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, గొట్టిపాటి రవికుమార్, సంధ్యారాణి సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ ఉద్యోగుల పదోన్నతులకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించి, ప్రభుత్వానికి నివేదిక అందిస్తుంది. ఈ ప్రక్రియ ద్వారా సచివాలయ ఉద్యోగుల సర్వీసుల్లో పురోగతికి మార్గం సుగమం అవుతుందని భావిస్తున్నారు.ఈ కమిటీ ఇంటర్‌మీడియేటరీ పోస్టుల సృష్టి, వాటికి పే స్కేల్ నిర్ణయించడం, ఇతర విభాగాల్లో ప్రమోషన్ ఛానెల్స్, పదోన్నతుల తర్వాత ఖాళీలను భర్తీ చేసే పద్ధతులపై పరిశీలన చేసి, త్వరగా సిఫార్సులతో నివేదిక సమర్పించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ సబ్‌కమిటీ గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందికి పదోన్నతులు ఎలా కల్పించాలనే దానిపై లోతుగా అధ్యయనం చేస్తుంది. ప్రస్తుతం ఉన్న ఉద్యోగాల మధ్యలో కొత్త పోస్టులను సృష్టించాలా వద్దా అనే దానిపై కూడా ఈ కమిటీ చర్చిస్తుంది. ఒకవేళ కొత్త పోస్టులను సృష్టించాలని నిర్ణయిస్తే, వాటికి ఎంత జీతం ఇవ్వాలో కూడా ఈ కమిటీ నిర్ణయిస్తుంది.ఇతర ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగులకు పదోన్నతులు ఎలా లభిస్తాయో కూడా ఈ కమిటీ పరిశీలిస్తుంది. దీని ద్వారా సచివాలయ సిబ్బందికి కూడా మెరుగైన ప్రమోషన్ అవకాశాలు కల్పించే మార్గాలను అన్వేషిస్తుంది. పదోన్నతులు ఖరారు చేయడానికి ఆయా విభాగాలకు ఎలాంటి సూచనలు ఇవ్వాలో కూడా ఈ కమిటీ సిఫార్సు చేస్తుంది. పదోన్నతులు ఇచ్చిన తర్వాత ఖాళీగా మారే పోస్టులను ఎలా భర్తీ చేయాలి అనే దానిపై కూడా ఈ కమిటీ చర్చిస్తుంది. వీలైనంత త్వరగా ఈ అధ్యయనం పూర్తి చేసి, తమ సిఫార్సులతో కూడిన నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని కమిటీని ఆదేశించారు.

# ఏపీలో రైలు ప్రయాణికులకు ఎగిరి గంతేసే వార్త..

అమరావతి : రైల్వే ప్రయాణికులకు శుభవార్త. మచిలీపట్నం-విశాఖపట్నం, విశాఖపట్నం-కడప తిరుమల ఎక్స్‌ప్రెస్ రైళ్లకు కొవ్వూరు రైల్వే స్టేషన్‌లో కొత్తగా హాల్ట్‌లు మంజూరు చేశారు. ఈ నిర్ణయం వల్ల కొవ్వూరుతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రయాణికులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. పండగల రద్దీ దృష్ట్యా విజయవాడ మీదుగా ప్రత్యేక రైళ్లు కూడా నడుపుతున్నారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో రైలు ప్రయాణికులకు తీపికబురు చెప్పారు రైల్వే అధికారులు. రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు కొత్తగా హాల్ట్‌లు ఇచ్చారు.. ఈ విషయాన్ని రాజమహేంద్రవరం బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. ఇకపై తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు రైల్వే స్టేషన్‌లో మచిలీపట్నం -విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ రైలు (నంబర్ 17219/17220), విశాఖపట్నం-కడప తిరుమల ఎక్స్‌ప్రెస్ రైలు (నంబర్ 18521/18522) ఆగనున్నాయి. కొవ్వూరుతో పాటుగా ఆ చుట్టుపక్కల రైలు ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.'కొవ్వూరు రైల్వే స్టేషన్‌లో మచిలీపట్నం - విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ నంబర్ 17219/17220, విశాఖపట్నం-కడప తిరుమల ఎక్స్‌ప్రెస్ నంబర్ 18521/18522 రైళ్లు ఆపేందుకు అనుమతి మంజూరు చేసినందుకు రైల్వే బోర్డుకు హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ నిర్ణయం వల్ల కొవ్వూరు రైల్వే స్టేషన్ నుండి ప్రయాణించే అనేకమంది ప్రయాణికులకు ఎంతో సౌకర్యం ప్రయోజనం కలగనుంది' అని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు.మచిలీపట్నం -విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ రైలు (నంబర్ 17219/17220) రైలు.. మచిలీపట్నంలో మొదలై.. పెడన, గుడ్లవల్లేరు, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, భీమవరం జంక్షన్, తణుకు, నిడదవోలు, కొవ్వూరు, గోదావరి, రాజమహేంద్రవరం, ద్వారపూడి, అనపర్తి, సామర్లకోట, పిఠాపురం, గొల్లప్రోలు, అన్నవరం, తుని, నర్సీపట్నం రోడ్డు, ఎలమంచిలి, అనకాపల్లి, దువ్వాడ, విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లలో ఆగుతుంది.విశాఖపట్నం-కడప తిరుమల ఎక్స్‌ప్రెస్ రైలు (నంబర్ 18521/18522).. విశాఖపట్నంలో మొదలై.. దువ్వాడ, అనకాపల్లి, ఎలమంచిలి, నర్సీపట్నం రోడ్డు, తుని, అన్నవరం, పిఠాపురం, సామర్లకోట, అనపర్తి, ద్వారపూడి, రాజమహేంద్రవరం, కొవ్వూరు, నిడదవోలు, తాడేపల్లిగూడెం, భీమడోలు, ఏలూరు, నూజివీడు, విజయవాడ, తెనాలి, నిడుబ్రోలు, బాపట్ల, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, వెంకటగిరి, శ్రీకాళహస్తి, తిరుపతి, రేణిగుంట, కోడూరు, రాజంపేట, నందలూరు, కడప రైల్వే స్టేషన్‌లలో ఆగుతుంది.పవన్‌ను పిలిచిన చంద్రబాబు.. లోకేశ్‌ను రమ్మన్న మోదీ.. కర్నూలు సభలో ఆసక్తికర సన్నివేశాలుమరోవైపు విజయవాడ మీదుగా ప్రత్యేక రైళ్లు నడుపుతున్నారు. పండగల రద్దీ దృష్ట్యా ప్రయాణికుల సౌకర్యార్థం రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. 'ఈ నెల 17, 18న రైలు నంబరు 07213/07214 విజయవాడ-సికింద్రాబాద్, 06095/06096 సంత్రాగచ్చి- చెన్నై సెంట్రల్, నవంబరు 4 నుంచి 26 వరకు 07165/07166 భువనేశ్వర్-హైదరాబాద్‌కు రాకపోకలు సాగిస్తాయి' అని తెలిపారు.

# ఏపీలోని ఆ జిల్లాలో ఐటీ పార్క్‌లు..

## లక్షకుపైగా ఉద్యోగాలు, రూపు రేఖలు మారిపోతాయ్



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ కంపెనీల సందడి పెరుగుతోంది! ముఖ్యంగా విశాఖతో పాటు శ్రీకాకుళం జిల్లాలోనూ ఐటీ పార్కులు రానున్నాయి. మంత్రి లోకేశ్ సూచనలతో, మౌలిక సదుపాయాలపై దృష్టి సారించి, యువతకు లక్షకు పైగా ఉద్యోగాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. భోగాపురం విమానాశ్రయం, జాతీయ రహదారికి దగ్గరగా భూములను గుర్తించారు. త్వరలోనే ఈ ప్రాంతం ఐటీ హబ్‌గా మారనుందని అంచనా వేస్తున్నారు. అధికారులు నివేదిక సిద్ధ: చేసే పనిలో ఉన్నారు.ఆంధ్రప్రదేశ్‌కు ఐటీ కంపెనీలు క్యూ కట్టాయి.. ముఖ్యంగా విశాఖపట్నంతో పాటుగా మరికొన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నారు. ఇటీవల గుడివాడలో ఐటీ కంపెనీ ప్రారంభమైన సంగతి తెలిసిందే. తాజాగా మరికొన్ని జిల్లాలకు కూడా ఐటీ పార్క్‌లను విస్తరించాలని భావిస్తున్నారు. తాజాగా విశాఖపట్నానికి సమీపంలో ఉన్న శ్రీకాకుళం జిల్లాలో ఐటీ పార్కులు ఏర్పాటు చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. గ్రేటర్ విశాఖ ఎకనమిక్ జోన్ ఏర్పాటులో భాగంగా ఈ జిల్లాకు కూడా భాగస్వామ్యం కల్పించారు. ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, విశాఖలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో సమావేశమయ్యారు. ఐటీ పార్కుల కోసం స్థలాలను గుర్తించి, మౌలిక సదుపాయాలపై దృష్టి సారించాలని మంత్రి సూచించారు. ఈ ఐటీ పార్కుల ఏర్పాటుకు అవసరమైన నివేదికను కలెక్టర్ ఆధ్వర్యంలో సిద్ధం చేసే పనిలో ఉన్నారు. ముందుగా ఐటీ పార్కుల కోసం భూమిని గుర్తించి.. ఆ తర్వాత, రోడ్లు, రవాణా, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రణాళికలు చేస్తున్నారు. రాబోయే మూడు, నాలుగు నెలల్లో ఈ పార్కులను అభివృద్ధి చేసి, ఐటీ పారిశ్రామికవేత్తలను ఆహ్వానించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనికోసం ఒక మాస్టర్ ప్లాన్ కూడా తయారు చేస్తున్నారు. ఈ చర్యలన్నీ శ్రీకాళకుం జిల్లాలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. జిల్లాలో ఐటీ పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా నిరుద్యోగ యువతకు లక్షకు పైగా ఉపాధి అవకాశాలు కల్పించవచ్చంటున్నారు.ఇప్పటికే నాలుగు ఇంజినీరింగ్ కాలేజీల నుంచి ఏటా 2,220 మంది విద్యార్థులు బయటకు వస్తే.. వారిలో వెయ్యి మందికి పైగా ఐటీ గ్రాడ్యుయేట్లు ఉంటున్నారు. వీరందరికీ స్థానికంగానే ఉద్యోగాలు దక్కేలా భోగాపురం విమానాశ్రయానికి, జాతీయ రహదారికి సమీపంలో ప్రభుత్వ భూములను గుర్తించారు. ఐటీ పరిశ్రమలు వస్తే, జిల్లాలోని యువతకు ఎంతో మేలు జరుగుతుంది. లక్ష మందికి పైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయి. ఐటీ పరిశ్రమలు జిల్లాలో ఏర్పాటైతే, వీరందరికీ వారి సొంత ఊరిలోనే ఉద్యోగాలు దొరుకుతాయి.

**నేషనల్ హైవేకు దగ్గరలో భూములు**

ఈ పరిశ్రమల ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ భూములను అధికారులు గుర్తించారు. ఈ భూములు జాతీయ రహదారికి దగ్గరగా.. 2 నుంచి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. అలాగే, భోగాపురం విమానాశ్రయానికి 32 నుంచి 77 కిలోమీటర్ల దూరంలో, రణస్థలం నుంచి శ్రీకాకుళం రోడ్ రైల్వే స్టేషన్ మధ్య 24 నుంచి 37 కిలోమీటర్ల పరిధిలో ఈ భూములు ఉన్నాయి. ఈ ప్రాంతాలు పరిశ్రమల ఏర్పాటుకు చాలా అనుకూలంగా ఉన్నాయి. విశాఖపట్నం సమీపంలోని రణస్థలం, లావేరు, ఎచ్చెర్ల, పొందూరు మండలాల్లో ఐటీ పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.ఈ ప్రాంతాలను 12 క్లస్టర్లుగా విభజించి, ఒక్కో క్లస్టర్‌ను 150 నుంచి 700 ఎకరాల్లో ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీని కోసం సుమారు 3,900 ఎకరాలు అవసరమని అంచనా వేయగా, అందులో 3,200 ఎకరాలు ప్రభుత్వ భూములుగా గుర్తించారు. మిగిలిన భూములను రైతుల నుంచి సేకరించనున్నారు. నేషనల్ హైవే 16, భోగాపురం విమానాశ్రయానికి సమీపంలో ఈ ప్రాంతం ఉండటంతో దీనికి అధిక ప్రాధాన్యత లభిస్తోంది. ఈ ఐటీ పార్కుల ఏర్పాటుతో జిల్లాలో పెద్ద సంఖ్యలో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి అంటున్నారు.

# ఏపీలో రైతులకు శుభవార్త.. ఏకంగా 90 శాతం రాయితీ..

## రూ.లక్షా 15వేలు కట్టక్కర్లేదు, రూ. 10 వేలు కడితే చాలు

అమరావతి :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మళ్లీ గోకులాల షెడ్ల నిర్మాణానికి చేయూతనిస్తోంది. పాడి పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లకు ఎండ వానల నుంచి రక్షణ కల్పించేందుకు ఈ పథకం కింద భారీ రాయితీలు అందిస్తోంది. 2, 4, 6 పశువుల షెడ్లకు 90% వరకు ప్రభుత్వం భరిస్తుండగా, రైతులు కేవలం 10% చెల్లిస్తే సరిపోతుంది. అయితే కొన్ని చోట్ల షెడ్లు పూర్తయి ఎనిమిది నెలలు గడిచినా మొదటి విడత నిధులు ఇంకా విడుదల కాలేదని రైతులు ఇబ్బందులు పడుతున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మళ్లీ గోకులం షెడ్ల నిర్మాణానికి చేయూత ఇస్తోంది. పాడి పశువులు, కాడెద్దులు, మేకలు, గొర్రెలూ.. ఇలా మూగ జీవాలు ఎండా వానకు తడవకుండా గోకులం షెడ్లు నిర్మించుకోవచ్చు. తాము అధికారంలోకి వస్తే గోకులాలను ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీతో కూటమి ప్రభుత్వం గతేడాది జులై 1 నుంచి ఈ పథకం ప్రారంభించింది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా రైతులు పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్ల షెడ్లు నిర్మించుకునేందుకు దరఖాస్తు చేసుకుంటున్నారు. అలాగే ప్రభుత్వం కద్నూ పాడి రైతులకు గోకులం షెడ్ల కోసం రాయితీని అందిస్తోంది.ఏపీ ప్రభుత్వం గోకులం పథకం కింద పశువుల షెడ్ల నిర్మాణానికి భారీ రాయితీలు అందిస్తోంది. 2, 4, 6 పశువుల షెడ్ల నిర్మాణానికి 90% వరకు ప్రభుత్వం భరిస్తుండగా, రైతులు కేవలం 10% వాటా చెల్లిస్తే సరిపోతుంది. గొర్రెలు, మేకలు, కోళ్ల షెడ్లకు 70% రాయితీ లభిస్తుంది. ఈ పథకం ద్వారా రైతులు తమ పశువులకు సురక్షితమైన ఆవాసాలను ఏర్పాటు చేసుకోవచ్చు. గోకులం పథకం కింద, 2 పశువుల షెడ్ నిర్మాణానికి యూనిట్ వ్యయం రూ.1.15 లక్షలుగా నిర్ణయించారు. అదేవిధంగా, 4 పశువుల షెడ్లకు రూ.1.85 లక్షలు, 6 పశువుల షెడ్లకు రూ.2.30 లక్షలు ఖర్చవుతుంది. ఈ పథకంలో ఎక్కువ మంది రైతులు 6 పశువుల షెడ్ల నిర్మాణానికే ఆసక్తి చూపుతున్నారు. గొర్రెలు, మేకల కోసం 20/50 యూనిట్లకు రూ.1.30 లక్షలు/2.30 లక్షలు, కోళ్ల కోసం 100/200 యూనిట్లకు రూ.87,000/1.32 లక్షలు యూనిట్ వ్యయంగా నిర్దేశించారు. ఈ రాయితీలతో రైతులు తమ వ్యవసాయ అనుబంధ రంగాలను మరింత అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం లభిస్తుంది.కూటమి ప్రభుత్వం పాడి పరిశ్రమను ప్రోత్సహించడానికి గోకులం షెడ్లను మంజూరు చేస్తోంది. పాడి రైతులు అప్పులు చేసి మరీ షెడ్లను నిర్మించుకున్నారు. ప్రభుత్వం విడతల వారీగా బిల్లులు చెల్లించాల్సి ఉంది. కానీ, షెడ్లు పూర్తయి ఎనిమిది నెలలు గడిచినా మొదటి విడత నిధులు ఇంకా విడుదల కాలేదు. దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అయితే



అధికారులు మాత్రం.. గతేడాది నిర్మించిన గోకులం షెడ్లకు డబ్బులు జమ చేశామని.. మరో విడత బకాయిలు కోసం బిల్లులు అప్‌లోడ్ చేసినట్లు తెలిపారు. త్వరలోనే లబ్ధిదారుల అకౌంట్‌లలో డబ్బులు జమ చేస్తామంటున్నారు. అయితే రైతులు గతంలో తాము పశువులకు సరైన వసతులు లేక ఇబ్బందిపడేవాళ్లమని.. ఇంటికి దగ్గరలోనే చెట్ల కింద రక్షణ లేకుండా పశువుల్ని కట్టేసేవాళ్లమన్నారు. పశువులు అలాగే ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ ఉండేవని.. ఇప్పుడు గోకులం షెడ్డులు మంజూరు చేయడంతో ఆ ఇబ్బందులు లేకుండా పోయాయంటున్నారు.

# ఆంధ్రప్రదేశ్ కర్ణాటక మధ్య ఆ నదిపై కొత్త బ్రిడ్జి..

## కర్ణాటక ప్రభుత్వం ఖర్చుతో, ఆ దేవుడి గుడికి వెళ్లేందుకు

అమరావతి : ఆంధ్రప్రదేశ్, కర్ణాటకల మధ్య వేదవతి నదిపై కొత్త వంతెన నిర్మాణంపై స్పష్టత వచ్చింది. కర్నూలు జిల్లా గూళ్యం గాదిలింగేశ్వరస్వామి ఆలయానికి భక్తుల సౌకర్యార్థం ఈ వంతెన నిర్మించనున్నట్లు కర్ణాటక ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారు. రెండు, మూడు నెలల్లో డీపీఆర్ సిద్ధమై, కర్ణాటక ప్రభుత్వమే నిధులు కేటాయిస్తుందని తెలిపారు. ఈ మేరకు ఉగాది లేదా అక్షయ తృతీయ నాడు భూమి పూజ జరగనుంది.ఆంధ్రప్రదేశ్, కర్ణాటకల మధ్య మరో బ్రిడ్జి నిర్మాణంపై క్లారిటీ ఇచ్చింది. కన్నడ, తెలుగు ప్రజలు ఎంతో భక్తితో కొలిచే కర్నూలు జిల్లా గూళ్యం గాదిలింగేశ్వరస్వామి ఆలయానికి చేరుకునేలా ఈ బ్రిడ్జిని వేదవతి నదిపై నిర్మిస్తామని కర్ణాటక బళ్లారి ఎంపీ తుకారాం, కంప్లి, సండూరు ఎమ్మెల్యేలు గణేష్, అన్నపూర్ణ హామీ ఇచ్చారు. కర్ణాటకకు చెందని ప్రజా ప్రతినిధులు కర్నూలు జిల్లా హోలహర్వి మండలం గూళ్యంలో పర్యటించారు. గాదిలింగేశ్వరస్వామి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో బ్రిడ్జి నిర్మాణంపై క్లారిటీ ఇచ్చారు.వేదవతి నదిపై నిర్మించే ఈ బ్రిడ్జి నిర్మాణానికి



సంబంధించిన డీపీఆర్ రెండు, మూడు నెలల్లో సిద్ధమవుతుందని చెప్పారు. అలాగే దీనికి అవసరమైన నిధులను కర్ణాటక ప్రభుత్వమే భరిస్తుందని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో ఉగాది లేదా అక్షయ తృతీయ రోజున బ్రిడ్జి నిర్మాణం కోసం భూమి పూజ చేస్తామని తెలిపారు. ఈ వంతెన నిర్మాణం వల్ల కర్ణాటకలోని బళ్లారి, బళ్లారి గ్రామీణ, కంప్లి, శిరుగుప్ప నియోజకవర్గాలు.. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని ఆలూరు నియోజకవర్గ ప్రజలకు సమయం, డబ్బు ఆదా అవుతాయన్నారు. అంతకుముందు బళ్లారి ఎంపీ తుకారాం, కంప్లి, సండూరు ఎమ్మెల్యేలు గణేష్, అన్నపూర్ణ వేదవతి నదిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐఏఎస్ పంచాయతీరాజ్ ఎండీ లింగమూర్తి, బళ్లారి మేయర్ నందీశ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ వంతెన నిర్మాణం పూర్తి చేస్తే రెండు రాష్ట్రాల ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. ముఖ్యంగా, గూళ్యం గాదిలింగేశ్వరస్వామి ఆలయానికి వెళ్లే భక్తులకు ప్రయాణం సులభతరం అవుతుంది. ప్రస్తుతం నది కారణంగా ఆలయానికి చేరుకోవడానికి చాలా సమయం పడుతుంది. వంతెన పూర్తయితే, ప్రయాణ సమయం తగ్గుతుంది. అలాగే ఈ ప్రాంతంలో వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు కూడా మెరుగుపడతాయి. ఎప్పటి నుంచో వేదవతి నదిపై బ్రిడ్జి నిర్మించాలనే ప్రతిపాదన ఉంది.. కానీ ఆ దిశగా అడుగులు పడలేదు. ఇప్పుడు కర్ణాటకకు చెందిన ఎంపీ, ఎమ్మెల్యేలు హామీతో మళ్లీ బ్రిడ్జి నిర్మాణంపై ఆశలు చిగురించాయి. త్వరలో దీనిపై క్లారిటీ వస్తుంది అంటున్నారు.

# BJP Announces Gujarat Cabinet Reshuffle, 16 Ministers Step Down

In a significant political development, all 16 ministers of the Gujarat cabinet, except Chief Minister Bhupendra Patel, resigned on October 16, 2025, paving the way for a major reshuffle and an expanded, reconstituted state government. The swearing-in ceremony for the new cabinet is scheduled for October 17 at 12:39 pm at Mahatma Mandir, Gandhinagar.The resignations include eight cabinet-rank ministers and eight ministers of state, all accepted by Chief Minister Bhupendra Patel. This sweeping change comes just months ahead of critical local body elections in Gujarat, indicating the BJP's strategy to infuse new energy and broaden representation within the state leadership.The expanded council of ministers is expected to include 22-23 members, with several new faces likely to be inducted to represent key social groups and strengthen the party's prospects for the 2027 Assembly elections. Ministers such as Dharmendrasinh Jadeja, Rishikesh Patel, Mukesh Patel, and Bhupendrasinh Chudasama are expected to retain their positions, while others, including Kanubhai Desai and Kunvarji Bavaliya, may be replaced.The reshuffle represents



one of the largest structural changes in recent years and reflects efforts to tackle challenges posed by the growing influence of parties like AAP and changing voter dynamics across rural and urban Gujarat. With a focus on OBC, Patidar, and Saurashtra region representation, the BJP aims to consolidate its stronghold, reward performance, and enhance inclusivity in governance ahead of upcoming elections.The oath-taking ceremony will also be attended by senior BJP leaders, including Union Home Minister Amit Shah and party president JP Nadda, highlighting the significance of this major cabinet reorganization.

## Not everything is ORS! Victory For Dr Sivaranjani Santosh As FSSAI Bans ORS Label on Sugary Beverages




The Food Safety and Standards Authority of India (FSSAI) has retracted previous directives concerning the use of the term "ORS" in product names. This decision follows persistent advocacy by Dr. Sivaranjani Santosh against the misuse of sugary drinks marketed as ORS. The FSSAI now prohibits brands from using "ORS" as a prefix or suffix in their product names.Dr. Sivaranjani Santosh challenged companies selling sugary beverages under the guise of ORS. According to WHO guidelines, ORS should have an osmolarity of 245 milliosmoles per litre and a glucose content of 1.35 grams per 100 ml. Excess glucose can worsen diarrhoea by drawing water into the gut, Dr. Sivaranjani explained.The FSSAI issued a clarification stating that using "ORS" in any food product's trademarked name or otherwise is a violation of the Food Safety and Standards Act, 2006. This applies to fruit-based, non-carbonated, or ready-to-drink beverages, even if accompanied by prefixes or suffixes.The FSSAI emphasized that such practices mislead consumers with false and deceptive labels, violating sections 23 and 24 of the Food Safety and Standards (Labelling and Display) Regulations, 2020. Consequently, orders from July 14, 2022, and February 2, 2024, have been revoked immediately.The directive under section 16(5) regarding misleading advertisements for ORS substitute products dated April 8, 2022, remains effective. This ensures that only products adhering to WHO's recommended formula can be labelled as ORS.Dr. Sivaranjani Santosh expressed satisfaction with the outcome: "We have won it! A clarification was issued today! No one can use ORS on their label unless it is a WHO recommended formula and no one can sell it right from today!" Her efforts highlight the importance of accurate labelling for consumer safety.

## 5 Crore Cash, 22 Luxury Watches, Gold: CBI Unearths Treasure Trove from Punjab DIG Harcharan Singh Bhullar



In a major anti-corruption operation, the Central Bureau of Investigation (CBI) has arrested a senior Punjab Indian Police Service (IPS) officer, Harcharan Singh Bhullar, on serious charges of demanding and accepting bribes.Bhullar, who holds the rank of Deputy Inspector General (DIG) for the Ropar range, was arrested in a meticulously planned sting operation at his Mohali office, allegedly caught red-handed while accepting a sum of ?8 lakh.5 Crore Cash 22 Luxury Watches Gold CBI Unearths Treasure Trove from Punjab DIG Harcharan Singh Bhullar The arrest followed a formal complaint lodged by Akash Batta, a scrap businessman from Fatehgarh Sahib. According to the First Information Report (FIR), Batta alleged that DIG Bhullar was extorting recurring monthly payments through an aide, identified as Kirshanu. The purpose of the bribe was reportedly to "settle" an existing police case (FIR No. 155/2023) against the businessman and to guarantee no future police interference in his business operations.The CBI's investigation corroborated the claims, unearthing a digital breadcrumb trail that directly implicated the senior officer. A verified WhatsApp conversation between Bhullar and his middleman proved to be a critical piece of evidence. In a recorded call, Bhullar was allegedly heard instructing Kirshanu, "8 fadne ne 8" (Collect 8), followed by, "Jinna denda nal nal fadi chal, ohnu kehde 8 kar de pura" (Collect whatever he gives for now, tell him to make it a full 8), Hindustan Times reported.The conversation further solidified the allegation of a monthly extortion racket, with the middleman telling the complainant that the DIG was complaining about missed payments for August and September.The scenes following the arrest were even more dramatic. CBI raids on properties linked to Bhullar uncovered a massive trove of illicit wealth. Officials shared visuals of bags filled with cash and jewellery, with the total cash seizure reported to be upwards of ?5 crore. The haul also included approximately 1.5 kg of gold jewellery, a collection of 22 luxury watches, and keys to a Mercedes and an Audi.Additionally, investigators recovered documents for various immovable properties, keys to bank lockers, 40 litres of imported liquor, and a significant cache of firearms, including a double-bareled gun, a pistol, a revolver, and ammuni tion.The case is particularly jarring given Bhullar's public profile. The son of a highly respected former Punjab Director General of Police (DGP), Mehal Singh Bhullar, Harcharan Bhullar was considered a key figure in the state government's flagship "Yudh Nasheyan Virudh" (War Against Drugs) campaign.He maintained a low-profile yet effective image and notably headed the Special Investigation Team (SIT) that interrogated prominent political leader Bikram Singh Majithia in connection with drug trafficking allegations. This stark contrast between his public duty and the alleged private criminality has sent shockwaves through the state's police and administrative circles.


## Pakistan’s Defence Minister Warns of Two-Front War, Points Finger at India For Afghan Clashes

Pakistan's Defence Minister Khawaja Asif has stirred controversy by once again blaming India over the country's escalating border tensions with Afghanistan.In a televised interview with Samaa TV, Asif warned that India "could play dirty at the border" and asserted that Pakistan is prepared to face simultaneous threats from both its eastern and western frontiers.Responding to a question about potential Indian provocations, Asif said, "No, absolutely, you cannot rule that out. There are strong possibilities." When asked whether any high-level meetings had been held to prepare for such a scenario, he confirmed, "Yes, strategies are in place. I can't discuss them publicly, but we are




prepared for any eventuality."Asif's remarks follow earlier claims that Afghanistan's Taliban government is acting as a proxy for India. In a separate interview with Geo News, he alleged that decisions made by the Taliban are "being sponsored by Delhi," casting doubt on the durability of a recently brokered ceasefire. "Kabul is fighting a proxy war for Delhi," Asif claimed, despite Pakistan's own history of supporting militant groups within its borders.The Taliban reportedly launched attacks along its southern border with Pakistan, prompting Islamabad to threaten a forceful response. Pakistan has accused Kabul of sheltering members of the Tehrik-i-Taliban Pakistan (TTP), a charge the Afghan government denies.

# Indian passport dips again: What's Happening?



The strength of a country's passport is directly dependent on the socio political and economic situation of the nation. But in this context, the strength of Indian passport has been going down gradually for some odd reason.According to the latest Henley Passport Index 2025 report, India has slipped to the 85th position in the global ranking. The Indian passport now allows visa-free or visa-on-arrival access to 57 countries, compared to 62 last year.This drop shows that India's travel freedom has slightly decreased, as more countries now require a visa before entry.The Henley Passport Index ranks countries based on the number of destinations their citizens can visit without a prior visa. A higher ranking means more travel freedom. India's fall from 80th in 2024 to 85th in 2025 highlights growing travel restrictions for Indian citizens.Japan, Singapore, France, and Germany continue to hold top positions, offering access to more than 190 destinations without a visa. Meanwhile, countries like Afghanistan, Syria, and Iraq remain at the bottom with very limited travel freedom.Although India's ranking dropped early in 2025, it slightly improved later in the year to 77th place as two more countries opened visa-on-arrival access. Experts say India's passport strength can grow in the future if more nations sign mutual travel agreements. Despite the fall, Indian travelers still enjoy easy entry into many Asian, African, and Caribbean countries.

# This Is My Last Diwali, Viral Post Stringing Hearts!



The auspicious Diwali festival season is finally upon us as the country will be celebrating the festival of lights in a few days. However,a heartbreaking post by a 21-year-old man with cancer has touched many people online.The young man, who was diagnosed with stage 4 colorectal cancer in 2023, shared on Reddit that doctors have stopped his treatment as nothing more can be done. With Diwali approaching, he wrote that this might be his last time seeing the lights and celebrations of the festival.In his emotional message, he said he always dreamed of doing many things in life like traveling, starting a business, and adopting a dog but now those dreams will remain unfulfilled. He shared that he could see the sadness on his parents' faces every day, and he felt helpless knowing that his time was running out.The young man said he wanted to write his thoughts publicly "to leave a small trace before I fade quietly into whatever comes next." His post quickly went viral, with thousands of people expressing sympathy, support, and prayers.Many called his message a painful reminder that life is uncertain and precious. His courage and honesty have made people around the world pause and reflect on how important it is to appreciate every moment and value their loved ones.


# Telangana Bandh on October 18

## Will Schools and Colleges Remain Closed?



The Telangana state is gearing up for a complete bandh on October 18 called by various Backward Class (BC) associations to demand 42% reservation for BCs. The movement, led by BC JAC chairman and MP R. Krishnaiah aims to draw the attention of both the state and central governments toward the long-pending demand for fair representation of BCs in education, jobs and politics.Earlier, the bandh was planned for October 14, but it was postponed to October 18. Now with major political parties like the BRS and BJP extending their support, the bandh is expected to have a wide impact across the state.Many are wondering how this will affect schools, colleges and offices. As per reports, the bandh is likely to disrupt normal activities, and educational institutions may announce holidays in advance. If that happens, students will get three consecutive holidays Saturday, Sunday and Monday (for Diwali). This means a long festive weekend for students and teachers.R. Krishnaiah stated that BCs form over 50% of Telangana's population, but their reservation percentage remains low. He emphasized that despite 76 years of independence, BCs are still fighting for their constitutional rights. He added that the High Court's stay order on 42% reservations was deeply disappointing and said that BCs would continue their struggle until the issue is addressed in the state legislature. The bandh's main goal is to send a strong message about BC unity and the need for justice. BC leaders believe that this protest will pressure both state and central governments to take legal action in favor of increased reservations.

# H1B New Rule: Spouses Are Very Happy Now?




The Donald Trump administration in the United States is imposing new restrictions on immigration policies almost on regular basis. The most recent restriction came in the form of the impositions on the H1B visa policy.But for a change, there is some positive development in this regard as the spouses of H-1B visa holders in the United States received major relief after the U.S. Supreme Court refused to hear a case that aimed to stop them from working.This means the current rule allowing H-4 visa holders, who are the spouses of H-1B workers, to work in the U.S. will continue.The case was filed by a group called Save Jobs USA, which claimed that the law does not allow dependents of H-1B workers to have jobs and that this rule takes away opportunities from American workers. However, by rejecting the case, the Supreme Court has allowed the rule to remain in place.The H-4 work authorization rule was first introduced by the Obama administration in 2015. Since then, more than 2.5 lakh (258,000) H-4 visa holders have been given permission to work in the U.S. In 2024 alone, around 25,000 spouses received employment approval.This decision brings huge relief to thousands of Indian families living in the U.S. Many of them depend on both partners working to manage living expenses. Although this is a big victory for H-4 visa holders, experts say the rule could still face changes in the future if the U.S. Department of Homeland Security or a new administration decides to review the policy again.


# Top 10 Most Powerful People Globally: Who's On Too?



The list of the top 10, most powerful and influential people in the world is officially here and the data is compared based on several metrics, including finance and social stature.A recent report listed the ten most powerful people shaping the world in 2025. These leaders and innovators are influencing politics, economy, and technology across the globe. Chinese President Xi Jinping continues to play a major role in global politics through his strong economic and military strategies. US President Donald Trump, with his bold decisions and unpredictable policies, remains a powerful figure affecting international relations. Tesla and SpaceX founder Elon Musk is changing the future with his innovations in electric cars, space travel, and artificial intelligence. Indian Prime Minister Narendra Modi has strengthened India's global position through economic reforms and international partnerships. US Federal Reserve Chief Jerome Powell controls global financial trends with his decisions on interest rates and economic policy. Russian President Vladimir Putin maintains his influence through energy politics and military power.Apple CEO Tim Cook leads one of the world's most valuable companies, driving technology and innovation. Saudi Crown Prince Mohammed bin Salman is transforming his country's economy with Vision 2030.European Union President Ursula von der Leyen plays a key role in shaping Europe's political and economic policies. Finally, Microsoft co-founder Bill Gates continues to make an impact through philanthropy, health care, and technology initiatives

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM







# విరాట్ కోహ్లీని ఊరిస్తున్న ఆల్‌టైమ్ రికార్డ్!




ఆస్ట్రేలియా పర్యటనకు ముందు టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని ఆల్‌టైమ్ రికార్డ్ ఊరిస్తోంది. ఆదివారం(అక్టోబర్ 19) నుంచి ఆస్ట్రేలియాతో ప్రారంభమయ్యే మూడు వన్డేల సిరీస్‌లో కోహ్లీ సెంచరీ సాధిస్తే అంతర్జాతీయ క్రికెట్‌లో ఒక ఫార్మాట్‌లో అత్యధిక శతకాలు చేసిన బ్యాటర్‌గా చరిత్ర సృష్టిస్తాడు. ఇప్పటికే ఈ రికార్డ్‌ను సమం చేసిన కోహ్లీ.. అధిగమించేందుకు ఒక్క సెంచరీ దూరంలో ఉన్నాడు. పెర్త్ వేదికగా ఆదివారం జరిగే తొలి వన్డేలో కోహ్లీ సెంచరీ చేస్తే ఈ రికార్డ్ తన ఖాతాలో పడనుంది. ప్రస్తుతం ఈ జాబితాలో భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ ఉన్నాడు. అతను టెస్ట్‌ల్లో 51 శతకాలతో టాప్‌లో ఉండగా విరాట్ కోహ్లీ.. 51 వన్డే సెంచరీలతో ఈ రికార్డ్‌ను సమం చేశాడు. ఆ తర్వాత వన్డేల్లో 49 శతకాలతో సచిన్, జాక్వస్ కల్లీస్ టెస్ట్‌ల్లో 45 సెంచరీలు, రికీ పాంటింగ్ టెస్ట్‌ల్లో 41 శతకాలతో కొనసాగుతున్నారు. మూడు ఫార్మాట్లలో మాత్రం 100 శతకాలతో సచిన్ అగ్రస్థానంలో ఉండగా.. 82 సెంచరీలతో కోహ్లీ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ఆస్ట్రేలియాతో సిరీస్‌లో కోహ్లీ సెంచరీ చేస్తే.. ఆసీస్ గడ్డపై అత్యధిక సెంచరీలు చేసిన విదేశీ బ్యాటర్‌గా కోహ్లీ నిలుస్తాడు. ఆస్ట్రేలియా గడ్డపై ఆ దేశంతో కోహ్లీ 5 శతకాలతో కుమార సంగక్కర, రోహిత్ శర్మతో సమంగా ఉన్నాడు. మరో సెంచరీ చేస్తే వారిని అధిగమిస్తాడు. మూడు ఫార్మాట్లలో ఆసీస్ గడ్డపై అత్యధిక శతకాలు బాదిన బ్యాటర్‌గా మాత్రం కోహ్లీనే కొనసాగుతున్నాడు. అతను ఆసీస్‌పై 12 సెంచరీలు సాధించాడు. వన్డేల్లో ఆసీస్ గడ్డపై అత్యధిక శతకాలు బాదిన భారత బ్యాటర్ల జాబితాలో సచిన్ 9 శతకాలతో టాప్‌లో ఉండగా.. రోహిత్, కోహ్లీ 8 సెంచరీలతో రెండో స్థానంలో ఉన్నారు. మరో సెంచరీ బాదితే సచిన్ రికార్డ్‌ను సమం చేస్తారు. ఐపీఎల్ 2025 తర్వాత ఇంటికే పరిమితమైన కోహ్లీ, రోహిత్‌లు ఈ సిరీస్‌తోనే మైదానంలోకి రీఎంట్రీ ఇస్తున్నారు. దాంతో ఈ సిరీస్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. వన్డే ప్రపంచకప్ 2027 ఆడటమే లక్ష్యంగా పెట్టుకున్న ఈ ఇద్దరి ఆటగాళ్లకు ఈ సిరీస్ దిశానిర్దేశం చేయనుంది.

# క్రికెట్‌లో మరో కొత్త ఫార్మాట్.. ఇక ధనాధన్ టెస్ట్‌లు!



క్రికెట్‌లో టెస్ట్, వన్డే, టీ20 ఫార్మా ట్‌లు అధికారికంగా అభిమానులను అలరిస్తుంటే.. హండ్రెడ్ బాల్, టీ10, బ్యాక్‌యార్డ్/స్ట్రీట్ క్రికెట్, డబుల్ వికెట్ ఫార్మాట్‌లు అనధికారికంగా చలామణి అవుతున్నాయి. తాజాగా మరో క్రికెట్ ఫార్మాట్ పురుడు పోసుకునేందుకు సిద్దమైంది. సుదీర్ఘ ఫార్మాట్‌కు మరింత ఆదరణ పెంచే యోచనలో భాగంగా ఈ సరికొత్త ఫార్మాట్‌ను రూపొందించారు. టెస్ట్ మ్యాచ్‌ను టీ20 తరహాలో ఆడిస్తే ఎలా అనే ఆలోచనలో నుంచి పుట్టిందే ఈ సరికొత్త ఫార్మాట్. సాధారణంగా రెడ్ బాల్ క్రికెట్‌లో నాలుగు ఇన్నింగ్స్‌లను ఐదో రోజుల పాటు ఆడుతారు. అయితే ఈ సరికొత్త ఫార్మాట్‌లో 80 ఓవర్లను నాలుగు ఇన్నింగ్స్‌లుగా విభజించి టీ20 ఫార్మాట్ తరహాలో ఆడించనున్నారు. ఇరు జట్లు రెండు సార్లు బ్యాటింగ్ చేయడంతో పాటు బౌలింగ్ చేయాల్సి ఉంటుంది. ఈ ఫార్మాట్‌కు టెస్ట్-ట్వంటీ అని నామకరణం చేశారు. ఈ నయా ఫార్మాట్‌ను గురువారం ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మాథ్యూ హెడెన్, భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్, సౌతాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్‌తో పాటు దిగ్గజ క్రికెటర్ సర్ క్లైవ్ లాయిడ్ ఆవిష్కరించారు. ఈ ఫార్మాట్ సరికొత్తగా ఉంటుందని, ఈ ఛాంపియన్‌షిప్ తొలి రెండు ఎడిషన్స్ భారత్‌లోనే జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. తొలి ఎడిషన్ జనవరి 2026లో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. క్రికెట్‌ను మతంలా భావించే భారత్‌లోనే ఈ సరికొత్త ఫార్మాట్‌ను ప్రవేశపెట్టడం సరైందిగా తాము భావించామని ఈ ఛాంపియన్‌షిప్ నిర్వాహకుడు గౌరవ్ బహీర్వాణి తెలిపారు. ఈ ఫార్మాట్‌ను సక్సెస్ చేసిన తర్వాత విదేశాలకు విస్తరిస్తామని చెప్పారు. క్రికెట్‌ను ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలనే లక్ష్యంతోనే ఈ ఫార్మాట్‌ను రూపొందించామని పేర్కొన్నారు. మరోవైపు ఈ ఫార్మాట్‌పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు బాగుందంటుంటే మరికొందరు మాత్రం తప్పుబడుతున్నారు. ఇది టెస్ట్ క్రికెట్‌ను చంపడమేనని, ఈ ఫార్మాట్ రాకతో టెస్ట్ క్రికెట్ పూర్తి చచ్చిపోతుందని హెచ్చరిస్తున్నారు. ఈ ఫార్మాట్‌కు సగం రెడ్, సగం వైట్ బాల్ ఉపయోగిస్తారా? అని సెటైర్లు పేల్చుతున్నారు. అయితే ఈ ఫార్మాట్‌కు ఐసీసీ కానీ.. క్రికెట్ దేశాల బోర్డుల ఆమోదం కానీ లేదు. సక్సెస్ అయితే భవిష్యత్తులో ఈ ఫార్మాట్‌కు ఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వచ్చు.

# కృతి శెట్టి బాలీవుడ్ డెబ్యూ లేనట్లేనా? ఏం జరిగింది?



యంగ్ బ్యూటీ కృతి శెట్టి గురించి అందరికీ తెలిసిందే. తక్కువ టైమ్ లో సౌత్ లో స్టార్ హీరోయిన్ గా మంచి క్రేజ్ సంపాదించుకుందనే చెప్పాలి. డెబ్యూ మూవీ ఉప్పెనతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న కృతికి బ్యాక్ టు బ్యాక్ ఆఫర్స్ వచ్చాయి. తెలుగులో ఉప్పెన తర్వాత బంగార్రాజు, శ్యామ్ సింగరాయ్ తో మంచి హిట్స్ సొంతమయ్యాయి. కోలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన కృతి శెట్టి.. అక్కడ కూడా మంచి మార్కెట్ సంపాదించుకుంది. అలా సూపర్ యాక్టింగ్ తో పాటు అందం, సహజమైన ఎక్స్ప్రెషన్స్ తో కృతి దక్షిణాదిలో బలమైన ఫ్యాన్ బేస్ ను దక్కించుకున్న అమ్మడు.. బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తుందని ఇటీవల వార్తలు వచ్చాయి. డెబ్యూ మూవీ ఫిక్స్ కూడా అయినట్లు టాక్ వినిపించింది. బీ టౌన్ ప్రముఖ నటుడు గోవింద కుమారుడు యశ్వర్ధన్ అహూజా డెబ్యూ మూవీతోనే కృతి శెట్టి బాలీవుడ్ డెబ్యూ ఇవ్వనుందని వార్తలు వచ్చాయి. డబుల్ డెబ్యూ ప్రాజెక్ట్ గా రూపొందుతున్న ఆ సినిమాకు సాజిద్ ఖాన్ దర్శకత్వం వహిస్తున్నారని తెలిసింది. ప్రముఖ బాలీవుడ్ నిర్మాణ సంస్థ జీ స్టూడియోస్ నిర్మిస్తుందని ప్రచారం జరిగింది. అంతే కాదు ఆ సినిమా సౌత్ సినీ ఇండస్ట్రీలో సూపర్ హిట్ అయిన ఓ చిత్రానికి రీమేక్ గా తెరకెక్కనుందని టాక్ వినిపించింది. ప్రస్తుతం స్క్రిప్ట్ పనులు జరుగుతున్నాయని, త్వరలో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని కూడా వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు ఆ ప్రాజెక్టు నుంచి హీరోయిన్ గా కృతి శెట్టి తప్పుకున్నట్లు తెలుస్తోంది. దీంతో ఆ విషయం హాట్ టాపిక్ గా మారింది. నిజానికి.. టాలీవుడ్ బ్లాక్ బస్టర్ మూవీ బేబీని బాలీవుడ్ లో రీమేక్ చేసేందుకు హీరోయిన్ గా కృతి శెట్టిని అప్పట్లో ఫిక్స్ చేశారు. కానీ కొన్ని కారణాల వల్ల ఆ ప్రాజెక్టు ఆగిపోయింది. ఇప్పుడు యశ్వర్ధన్ అహూజా సరసన నటిస్తుందని వార్తలు రాగా.. ఆమెనే తప్పుకుంది. అసలేం ఏం జరిగిందోనని మాట్లాడుకుంటున్నారు. కృతి శెట్టి.. బాలీవుడ్ లో ఎప్పుడు ఎంట్రీ ఇస్తుందోనని డిస్కస్ చేసుకుంటున్నారు. మూవీ టీమ్ కు.. హీరోయిన్ కు మధ్య క్రియేటివ్ డిఫరెన్సెస్ వచ్చాయేమోనని అభిప్రాయపడుతున్నారు. అయినా ఏం జరిగిందో వాళ్లకే తెలియాలి. ఇప్పుడు యశ్వర్ధన్ అహూజా మాత్రం డెబ్యూ మూవీతో సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన సరసన హీరోయిన్ గా కృతి స్థానంలో మరొకరిని మేకర్స్ సెలెక్ట్ చేసేందుకు రెడీ అవుతున్నారు. మరేం జరిగిందో ఏంటో.

# డిసెంబర్‌లో దమ్ము చూపించేందుకు వచ్చేస్తున్నారు..!




దసరా ఫైట్ తర్వాత మళ్లీ తెలుగు ప్రేక్షకులను అలరించడానికి డిసెంబర్ లో వరుస సినిమాలు వస్తున్నాయి. అందులో కొన్ని క్రేజీ సినిమాలు ఉన్నాయి. డిసెంబర్ 5న బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్ లో వస్తున్న అఖండ 2 భారీ అంచనాలతో వస్తుంది. అఖండ తర్వాత ఈ కాంబినేషన్ లో ఆ సినిమా కన్నా భారీ ప్లానింగ్ తో అఖండ 2 తాండవం వస్తుంది. ఈ సినిమాను పాన్ ఇండియా లెవెల్ లో రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. అఖండ 2 వచ్చిన వారం తర్వాత యువ హీరో రోషన్ కనకాల మోగ్లీ వస్తుంది. కలర్ ఫోటో తర్వాత సందీప్ రాజ్ డైరెక్షన్ లో తెరకెక్కిన సినిమా ఇది. ప్రమోషన్స్ అయితే ఇంప్రెస్ చేస్తున్నాయి. మోగ్లీ సినిమా డిసెంబర్ రెండో వారం అంటే 12న రిలీజ్ అవుతుంది. ఈ సినిమా తర్వాత రెండు వారాల గ్యాప్ తో డిసెంబర్ 25 అంటే క్రిస్మస్ టార్గెట్ తో రెండు సినిమాలు వస్తున్నాయి. అందులో శ్రీకాంత్ తనయుడు రోషన్ మేక హీరోగా వస్తున్న ఛాంపియన్ ఒకటి ఉంది. రోషన్ హీరోగా పెళ్లిసందడి వచ్చింది. ఆ సినిమా తర్వాత గ్యాప్ తీసుకుని ఛాంపియన్ చేస్తున్నాడు. ఈ సినిమా సైలెంట్ గా షూటింగ్ జరుపుకుంటుంది. డిసెంబర్ 25న ఈ మూవీ రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. వైజయంతి, స్వప్నా సినిమాస్ చేస్తున్న సినిమా కాబట్టి ఈ మూవీపై అంచనాలు ఉన్నాయి. రోషన్ మీద నిర్మాతలు భారీగానే ఖర్చు పెట్టారని టాక్. ఇక డిసెంబర్ 25 క్రిస్మస్ కి ఫంకీతో వస్తున్నాడు విశ్వక్ సేన్. జాతిరత్నాలు, ప్రిన్స్ తర్వాత డైరెక్టర్ అనుదీప్ కెవి డైరెక్షన్ లో ఈ సినిమా వస్తుంది. రీసెంట్ గా రిలీజైన ఫంకీ టీజర్ ఇంప్రెస్ చేసింది. అనుదీప్ మార్క్ కామెడీ ఎంటర్టైనర్ గా ఈ సినిమా వస్తుంది. ఫంకీ సినిమాలో కయదు లోహర్ హీరోయిన్ గా నటిస్తుంది. ఆమె కూడా సినిమాకు హైలెట్ అవనుంది. సో డిసెంబర్ 25న క్రిస్మస్ కి ఫంకీ ఎంటర్టైన్ చేయబోతున్నాడు. డిసెంబర్ లో స్ట్రైట్ తెలుగు సినిమాలైతే ఈ నాలుగు వస్తున్నాయి. ఇంకా ఇవి కాకుండా డబ్బింగ్ సినిమాల రిలీజ్ లు ఉండనే ఉంటాయి. తెలుగు మార్కెట్ పై డబ్బింగ్ సినిమాల ఎఫెక్ట్ తెలిసిందే. మరి క్రిస్మస్ కి ఏ డబ్బింగ్ సినిమా వస్తుందో చూడాలి. ప్రస్తుతానికైతే ఎలాంటి అప్డేట్ రాలేదు. తమిళ సినిమాలు చాలా సినిమాలు క్యూలైన్ లో ఉన్నాయి. సూర్య కరుప్పు, కార్తీ వా వాతియార్ తో పాటు రవి మోహన్ జినీ ఇలా వరుస సినిమాలు ఉన్నాయి. ఇవి తెలుగులో కూడా మంచి రిలీజ్ డేట్ కోసం ఎదురుచూస్తున్నాయి. ప్రదీప్ రంగనాథ్ ఎల్.ఐ.కె కూడా డిసెంబర్ రిలీజ్ ఉంటుంది. డ్యూడ్ సక్సెస్ అయితే ఆ సినిమాకు తెలుగులో మంచి రిలీజ్ దొరికే ఛాన్స్ ఉంటుంది.

# నా విషయంలో అనుకున్నదాని కంటే ఎక్కువే జరిగింది



ఎవరి జీవితం ఎప్పుడు ఎలాంటి టర్న్ తీసుకుంటుందో చెప్పలేం. లైఫ్ లో ఏదీ ప్లాన్ చేసి రాదు అని అంటోంది మలయాళ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్. జీవితం ఊహించని మలుపులు తీసుకుంటుందని, అది మనల్ని ఎవరూ ఊహించని ప్రదేశాలకు తీసుకెళుతుందని చెప్పింది. తన కెరీర్ విషయంలో తన ఇమాజినేషన్ కు మించి జరిగిందని ఆమె కొత్త సినిమా బైసన్ ప్రమోషన్స్ లో భాగంగా ఓ సందర్భంలో తెలిపింది. అవును, కరక్టే ఆమె విషయంలో అదే జరిగింది. ఒక్కటైనా మంచి సినిమాలో నటించాలని కెరీర్ ప్రారంభించిన ఆమెకు, గడిచిన 10ఏళ్లలో అనేక మంచి క్యారెక్టర్లు పడ్డాయి. ఈ ఒక్క ఏడాదిలోనే అనుపమ కీలక పాత్ర పోషించిన డ్రాగన్, జానకీ వర్సస్ స్టేట్ ఆఫ్ కేరళ, పరదా, కిష్కిందపురి సినిమాలు థియేటర్లలో రిలీజ్ అయ్యాయి. ఈ నాలుగు సినిమాలు నాలుగు విభిన్న కథలు. నాలుగింట్లో అనుపమ నాలుగు వైవిధ్యమైన రోల్స్ చేసింది. ఇక ఈ ఏడాది ఆమె ఐదో సినిమా కూడా రానుంది. ఆమె హీరోయిన్ గా- చియన్ విక్రమ్ కుమారుడు ధ్రువ్ హీరోగా నటించిన బైసన్ రేపు థియేటర్లలోకి రానుంది. ఈ క్రమంలో సినిమా గురించి పలు విషయాలు అనుపమ షేర్ చేసుకుంది. ఈ నేపథ్యంలోనే విధి గురించి అనుపమ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. ఈ సినిమా డైరెక్టర్ మారి సెల్వరాజ్ తో గతంలో పెరియేరుమ్ పేరుమాల్ అనే తమిళ సినిమా మిస్ చేసుకుంది. దీంతో అనుపమ కొన్నేళ్లుగా నిరాశ చెందింది. ఆయనతో పని చేసే అవకాశం మళ్లీ ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూసిందట. అలా కొన్నేళ్లకు మళ్లీ అదే డైరెక్టర్ తో బైసన్ లో నటించే ఛాన్స్ దక్కించుకుంది. ఈ విషయం గురించి మాట్లాడుతూ.. నేను ప్రేమమ్ చేసినప్పుడు, నాకు సినిమా గురించి ఏమీ తెలియదు. ప్రతిదీ కొత్తగా, ఏదో మాయాజాలంగా అనిపించింది. ఇప్పుడు పదేళ్ల తర్వాత, బైసన్ ఫొటో షూట్ సమయంలో నేను మళ్లీ అలాగే ఫీల్ అయ్యాను. అని అనుపమ చెప్పింది. అని తన పదేళ్ల కెరీర్ ను సింపుల్ గా వివరించింది. కాగా, ఇప్పుడు ఆమె కొత్త సినిమా బైసన్ విడుదలకు రెడీ అయ్యింది. రేపే థియేటర్లలోకి వస్తున్నా.. అనుమలో ఎలాంటి ఆందోళన, భయం కనిపించడం లేదు. ఆమె ప్రశాంతంగా ఉన్నట్లు అనిపిస్తుంది. అతిగా ఆలోచించడం లేదు. ఫలితం ఏదైనా స్వీకరించడానికి రెడీ అన్నట్లు కనిపించింది. ఆ క్రంలోనే విధి తనను ఊహకు మించి ఉన్నత శిఖరాల్లోకి తీసుకెళ్లిందని చెప్పింది.

# సిల్క్ చీరలో హుందాగా.. అమ్మడి అందానికి ఫిదా!



సాధారణంగా సెలబ్రిటీలు ఫ్యాషన్ దుస్తులతోనే కాకుండా సాంప్రదాయంగా కూడా రెడీ అవుతూ అభిమానులను ఆశ్చర్యపరుస్తూ ఉంటారు. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో ప్రత్యేకంగా సిల్క్ చీరలు కట్టుకోవడానికి ఎక్కువ ఆసక్తి కనపరుస్తున్న విషయం తెలిసిందే. అందుకు తగ్గట్టుగా ఎంబ్రాయిడరీతో అందంగా డిజైన్ చేసిన బ్లౌజులు వారి అందానికి మరింత అందాన్ని తెచ్చిపెడుతున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా సిల్క్ చీరలతో తన అందాన్ని రెట్టింపు చేసుకుని మరింత అందంగా వికసిస్తోంది కాంతార బ్యూటీ రుక్మిణి వసంత్..కన్నడ సినీ పరిశ్రమకు చెందిన ఈమె మొదట కన్నడలోనే సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ మధ్య తెలుగులో కూడా అవకాశాలు అందుకుంటూ మరింత బిజీగా మారిపోయిన విషయం తెలిసిందే. అలా తొలిసారి గత ఏడాది నిఖిల్ సిద్ధార్థ్ హీరోగా వచ్చిన 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' అనే సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. మొదటి సినిమా సక్సెస్ అవుతుందని ఎన్నో ఆశలు పెట్టుకుంది. కానీ అనుకున్న స్థాయిలో ఈ సినిమా సక్సెస్ అవ్వలేదు. తర్వాత తమిళంలో ఏ.ఆర్. మురుగదాసు దర్శకత్వంలో శివ కార్తికేయన్ హీరోగా నటించిన 'మదరాసి' సినిమాలో కూడా నటించింది. ఈ సినిమా అయినా సక్సెస్ అవుతుంది అనుకుంటే ఇది కూడా డిజాస్టర్ అయ్యింది. దీంతో వరుస డిజాస్టర్లు రుక్మిణి అతలాకుతలం చేశాయి. కానీ కన్నడ హీరో కం డైరెక్టర్ రిషబ్ శెట్టి కాంతార చాప్టర్ 1 లో అవకాశం కల్పించారు. ఇందులో యువరాణి పాత్రలో కనకావతిగా తన అద్భుతమైన పర్ఫామెన్స్ తో అదరగొట్టేసింది రుక్మిణి వసంత్. కొన్ని కొన్ని సన్నివేశాలలో హీరో రిషబ్ శెట్టినే ఆమె తన నటనతో డామినేట్ చేసింది అంటే ఇక తన పాత్రకు ఏకంగా ఏ రేంజ్ లో న్యాయం చేసిందో అర్థం చేసుకోవచ్చు. ఇదిలా ఉండగా ఈ సినిమాలో యువరాణి పాత్ర పోషించింది కాబట్టి అందుకు తగ్గట్టుగానే ప్రతిదీ కూడా హుందాగా కనిపించడం కోసం సిల్క్ వస్త్రాలను ఆమె ఉపయోగించిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే సిల్క్ చీరలు కట్టుకొని అందుకు సంబంధించిన ఫోటోలను ఇప్పుడు సోషల్ మీడియాలో షేర్ చేయగా అవి కాస్త వైరల్ గా మారుతున్నాయి. పట్టు వస్త్రంతో ప్రత్యేకంగా డిజైన్ చేసిన ఫ్రాక్ ధరించిన ఈమె.. మరొక ఫోటోలో ఎల్లో కలర్ పట్టుచీర కట్టుకొని మరింత అందంగా కనిపించింది. ఎల్లో కలర్ చీర మెరూన్ రెడ్ కలర్ బార్డర్ తో చాలా అందంగా నేసిన ఈ చీర యువతుల మనసులను కూడా దోచుకుంటుంది. అంతేకాదు స్లీవ్ లెస్ మెరూన్ రెడ్ కలర్ బ్లౌజ్ చీరకు మరింత రెట్టింపు అందాన్ని తెచ్చిపెట్టింది అని చెప్పవచ్చు. సిల్క్ చీరలలో హుందాగా కనిపిస్తూ తన అందంతో ఆకట్టుకుంది. అంతేకాదు తన అందాన్ని రెట్టింపు చేసుకోవడానికి సింపుల్ బంగారు ఆభరణాలను ధరించి మరింత అందంగా ముస్తాబయింది రుక్మిణి వసంత్. ఈమె సినిమాల విషయానికొస్తే.. మరొకవైపు ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్లో వస్తున్న డ్రాగన్ సినిమాలో కూడా అవకాశాన్ని అందుకుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM